
# తడిపొడి చెత్తను వేరుగా అందించాలి



9లో

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 4 డిసెంబర్ 2025 16 పేజీలు


## న్యాయం జరుగుతుందని

# ప్రజల్లో భరోసా కలిగించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



2లో

వరంగల్ క్రైం ప్రభాతవార్త : పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ ప్రాంగణాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.



# ఆస్తులు ముద్దు.. అమ్మ వద్దు



2లో

*కన్నతల్లి పై కనికరం లేని కసాయి కొడుకు*

*మానవత్వాన్ని మంట కలిపిన వారసుడు*

*ఉద్దాప్యంలో బుక్కెడు బువ్వ పెట్టని కుమారుడు*

*తల్లిని అనాథాశ్రామంలో చేర్చిన ఘనుడు*

*ఆరోగ్యం క్షీనించి అవస్థలు పడుతున్న తల్లి*

*చచ్చుబడిన కాళ్ళుతో కదలలేని దయనీయ పరిస్థితి*

*మనుసు విప్పి చెప్పలేని బాధలతో కన్నీటి పర్యంతం*

*కాగితాలకే పరిమితమైన తల్లిదండ్రుల చట్టం*

వరంగల్ సిటి డిసెంబర్3 ప్రభాతవార్త మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు. అనే అర్థానికి వందకు వంద శాతం నిరుపించాడు ఓ కసాయి కొడుకు. తల్లి మాత్రం పురిటి నొప్పులు పడి పండంటి బిడ్డకు జన్మనిచ్చి ఆలనాపాలనా చూసుకొని పెద్ద వాడిగా తీర్చిదిద్ది మురిసిపోతుంది. బిడ్డ తప్పు లెన్ని చేసినా కడుపులో దాచుకుని వెన్నంటి ఉండి ముందుకు నడుపుతుంది. వృద్ధాప్యంలో చూసుకోడానికి నాకున్న దిక్కు కొడుకు తప్ప ఎవరూ లేరంటూ ఆశగా తల్లి ఎదురుచూస్తుంది.



## వరంగల్‌కు మొంథా తుఫాన్ కారణంగా జరిగిన నష్టానికి కేంద్రం

# తక్షణ సహాయం అందించాలి

అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు విడదల చేయాలి

జౌళి మౌలిక వసతులపై హై లెవల్ ఆడిట్ చేయాలి

మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి

పునరుద్ధరణకు రూ. 100 కోట్లు మంజూరు చేయాలి

పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

**వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

2లో

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : వరంగల్ నగరంలో అక్టోబర్‌లో మెంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు, తుఫాను వల్ల కలిగిన భారీ నష్టంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో జీరో అవర్‌లో గళమెత్తారు . గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో శివనగర్, ఎన్ఎన్‌నగర్, డీకేనగర్ సహా 45 కాలనీలు తీవ్రంగా మునిగి పోయాయని ఎంపీ వివరిం చారు. పోతన రోడ్, భద్రకాళి-పాలిటెక్నిక్ రోడ్, ములుగు రోడ్, బొండివాగు, పోచమ్మమైదాన్ 80 అడుగుల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయాయని, కొన్నిచోట్ల రహదారులు నదులుగా మారాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు.

వరంగల్‌కు మొంథా తుఫాన్ కారణంగా జరిగిన నష్టానికి

# కేంద్రం తక్షణ సహాయం అందించాలి.

అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు విడదల చేయాలి

జౌళీ మౌలిక వసతులపై హై లెవల్ ఆడిట్ చేయాలి

రియల్‌టైమ్ మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి

రోడ్లు–డ్రైనేజ్ పునరుద్ధరణకు రూ. 100 కోట్లు మంజూరు చేయాలి

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** వరంగల్ నగరంలో అక్టోబర్‌లో మెంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు, తుఫాను వల్ల కలిగిన భారీ నష్టంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో జీరో అవర్‌లో గళమెత్తారు . గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో శివనగర్, ఎన్‌ఎన్‌నగర్, డీకేనగర్ సహా 45 కాలనీలు తీవ్రంగా మునిగిపోయాయని ఎంపీ వివరించారు. పోతన రోడ్, భద్రకాళి–పాలిటెక్నిక్ రోడ్, ములుగు రోడ్, బొండివాగు, పోచమ్మమైదాన్ 80 అడుగుల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయాయని, కొన్నిచోట్ల రహదారులు నదులుగా మారాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. ఆ సమయంలో ఒక గర్భిణిని ట్రాక్టర్‌లో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారీ వర్షాల సమయంలో 1,200 మందిని 12 రిలీఫ్ క్యాంపులకు తరలించాల్సి వచ్చిందని ఎంపీ వెల్లడించారు. అమృత –స్మార్ట్ సిటీల కింద చేపట్టిన డ్రైనేజీ పనులు 66 మాత్రమే పూర్తికావడంతో ఈ దుర్ఘటన మరింత పెరిగిందన్నారు. ఇది పూర్తిగా ప్రణాళికా వైఫల్యం అని వ్యాఖ్యానించారు. అమృత 2.0 కింద ప్రత్యేక నిధులు మార్చి 2026లోగా విడుదల చేయాలని, జి డబ్ల్యూ ఎం సి మౌలిక వసతులపై ఉన్నత స్థాయి ఆడిట్ ఆదేశించాలని, రహదారి పునర్నిర్మాణానికి 100 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. హెరిటేజ్, స్మార్ట్ సిటీ అయిన వరంగల్ ప్రతి సంవత్సరం వర్షాలతో విధ్వంసం కాకుండా, కేంద్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కార దిశగా మౌలిక వసతులు కల్పించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు. వరంగల్ లో డిజిటల్ సేవల విస్తరణపై కేంద్ర దృష్టి సారించాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. 5జి సేవలు, పోస్టల్ సేవల డిజిటలీకరణ, డిజిటల్ సాక్షరత, సైబర్ భద్రతపై ఎంపీ వివరణ కోరారు. ఈ మేరకు జిల్లాలో 5జి సేవల విస్తరణ కోసం ఇప్పటి వరకు 209 బీటీఎస్ టవర్లు ఏర్పాటు చేసినట్లు కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. దీంతో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా దేశవ్యాప్తంగా 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. పీఎంజైదిశా పథకం కింద తెలంగాణలో 12.10 లక్షల మందికి పైగా డిజిటల్ శిక్షణ అందగా, వరంగల్ జిల్లాలో 43,382 మంది లబ్ధి పొందినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 6.39 కోట్ల మంది శిక్షణ పొంది, 4.39 లక్షల సీసీల ద్వారా ఈ కార్యక్రమం అమలైనట్టు కేంద్రం తెలిపింది. సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు కర్ట్ ఇన్ జారీ చేసే హెచ్చరికలు, శిక్షణలు, సైబర్ స్వచ్ఛత కేంద్రం కార్యక్రమాలు, అవగాహన కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. వరంగల్ డిజిటల్ అభివృద్ధికి కేంద్రం నుంచి మరింత సహకారం అందించాలని ఎంపీ కోరారు.



# ఆస్తులు ముద్దు.. అమ్మ వద్దు

కన్నతల్లి పై కనికరం లేని కసాయి కొడుకు

మానవత్వాన్ని మంట కలిపిన వారసుడు

ఉద్దాప్యంలో బుక్కెడు బువ్వ పెట్టని కుమారుడు

దైవంలా చూసుకోవాల్సిన తల్లిని అనాథాశ్రామంలో చేర్చిన ఘనుడు


ఆరోగ్యం క్షీణించి అవస్థలు పడుతున్న తల్లి

చచ్చుబడిన కాళ్ళతో కదలలేని దయనీయ పరిస్థితి

మనుసు విప్పి చెప్పలేని బాధలతో కన్నీటి పర్యంతం

కాగితాలకే పరిమితమైన తల్లిదండ్రుల చట్టం

**వరంగల్ సిటి డిసెంబర్3 ప్రభాతవార్త** మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు. అనే అర్థానికి వందకు వంద శాతం నిరుపించాడు ఓ కసాయి కొడుకు. తల్లి మాత్రం పురిటి నొప్పులు పడి పండంటి బిడ్డకు జన్మనిచ్చి ఆలనాపాలనా చూసుకొని పెద్ద వాడిగా తీర్చిదిద్ది మురిసిపోతుంది. బిడ్డ తప్పు లెన్ని చేసినా కడుపులో దాచుకుని వెన్నంటి ఉండి ముందుకు నడుపుతుంది. వృద్దాప్యంలో చూసుకోడానికి నాకున్న దిక్కు కొడుకు తప్ప ఎవరూ లేరంటూ ఆశగా తల్లి ఎదురుచూస్తుంది. దానికి విరుద్ధంగా ఓ ప్రబుద్ధుడు మానవత్వం మర్చిపోయి కన్నతల్లిని అనాధ ఆశ్రమంలో చేర్పించాడు. ముసలితనంలో అలనపాలన చూసు కోవలసిన కొడుకు ఎప్పుడు కాటికి పోతుందా అని ఎదురు చూసే పరిస్థితిలో ఉన్నాడు. వంచనగిరి గ్రామానికి చెందిన కొమ్ముల ఎల్లమ్మ భర్త ఉప్పలయ్య దంపతులకు నలుగురు పిల్లలు ఉన్నారు. అందులో ముగ్గురు కూతుళ్లు, ఒక కొడుకు వీరి కుటుంబం. దంపతులు ఇద్దరు కాయకష్టం చేసి వ్యవసాయ భూములు, ఇల్లు ఇంటి స్థలాలు సంపాదించారు. పిల్లలను సాది పెంచి పెద్ద చేసి పెళ్ళిళ్ళు చేశారు. దంపతులు ఉన్నప్పుడు సంతోషంగా జీవించారు. భర్త చనిపోవడంతో ఎల్లమ్మ జీవితం ప్రశ్నార్థకంగా మారింది. కన్న కొడుకు ఉన్నాడు బుక్కెడు బువ్వ పెడతాడు అనే ఆశా అడివాశాలు అయ్యాయి. అమ్మ వద్దు ఆస్తులు ముద్దు అంటూ తల్లికి బుక్కెడు బువ్వ కాదుకదా కనిసం పలకరింపుకు కూడా నోచుకోలేని పరిస్థితి లోకి నెట్టివేశాడు. కొడుకు. ప్రస్తుతం ఖిలా వరంగల్ మండలం నక్కలపెల్లికి వెళ్ళే దారిలోని ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో పుట్టేడు శోకం తో నా అనే వారు లేక కన్నీటి పర్యంతం చెందుతుంది ఆ తల్లి. ముసలి తనంలో ఎవరు పట్టించుకోవడం లేదని ఆ తల్లి ఆవేదన చెందుతుంది. నలుగురు సంతానం కలిగినా ఒంటరిగా దిక్కులేని జీవితం జీవించాల్సిన పరిస్థితి నెలకొందని హృదయ రోదన వినిపిస్తోంది. కన్నతల్లి పై కాసింత యైన కనికరం, అమ్మ అనే మమకారం లేదని కొడుకు పై కోపం ఉన్న కన్న పేగు మమకారంతో ఆ తల్లి కట్టి నిండా కన్నీటి దారాలు చెమ్మగిల్లాయి. సంపాదించిన ఆస్తి పాస్తులు ఇచ్చి ఆనాథగా మారానంటూ ఆవేదన చెందుతుంది. ముసలితనంలో చచ్చుబడిన కాళ్ళు, క్షీణించిన ఆరోగ్యం తో కొట్టుమిట్టాడుతుంది. కడుపునిండా బాధలను కప్పిపుచ్చుకొని ఎవరో ఒకరు నాకోసం నా కన్న బిడ్డలు కోసం వస్తారని ఆశగా ఎదురు చూస్తుంది ఆ తల్లి. ఏది ఏమైనా ముసలి తనంలో బుక్కెడు బువ్వ కోసం ఎదురుచూసే తల్లికి తిండి పెట్టకుండా, దూరం పెట్టి ఆస్తులు అనుభవిస్తూ, కన్నతల్లిని అనాధాశ్రమంలో ఉంచడం దుర్మార్గం. ఆ తల్లి దీనస్థితిని చూసిన పలువురు మండి పడుతున్నారు. ప్రభుత్వాలు తల్లిదండ్రుల కోసం చేసిన చట్టాలు కాగిఘాలకే పరిమితం అయ్యాయి. ఎట్టి పరిస్థితులలో అధికారులు కసాయి కొడుకు పై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని ప్రజా సంఘాలు వృద్ధాప్య సంఘాలు పలువురు కోరుతున్నారు.



# రెండో విడత నామినేషన్ల పరిశీలన పూర్తి

## ఎంపిడిఓ దీపిక

**బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 3.** మండలంలోని రెండో విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా 29 గ్రామపంచాయతీ సర్పంచులకు 167 నామినేషన్ దరఖాస్తులు స్వీకరించారు. అదేవిధంగా 252 వార్డు సభ్యులకు గాను 679 నామినేషన్లు అధికారులు స్వీకరించగా బుధవారం మండలంలో నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఆర్ఓ లు,ఏఆర్వోలు సరైన పత్రాలు దాఖలు చెయ్యని కొంతమంది వార్డు మెంబర్లను,సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆర్ఓలు ఏఆర్వోలు తిరస్కరనకు గురైనట్లు తెలిపారు. మండలంలో 29 జిపిలకు గాను సర్పంచ్ అభ్యర్థులు 142 దరఖాస్తులను అనుమతించినట్లు తెలిపారు. 679 వార్డులకు నామినేషన్ స్వీకరించగా 667 వార్డు సభ్యులు నామినేషన్లకు పోటీలో అర్హులుగా ప్రకటించినట్లు మండల ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలో 29 జిపి పరిధిలో 252 వార్డులలో 17 వార్డులకు గాను ఒక్కరే నామినేషన్లు వేయడంతో వారి నామినేషన్లు ఎన్నికల ప్రక్రియ ప్రకారం ఆమోదించబడి ఏకగ్రీవంగా ప్రకటించనున్నట్లు సమాచారం. వార్డు సభ్యుల 12 నామినేషన్లు తిరస్కరణ గురి అయినట్లు తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థుల 167 నామినేషన్స్ గాను 25 నామినేషన్స్ తిరస్కరణకు గురి అయి 147 పోటీలో ఉన్నారన్నారు. చర్లపల్లి 4,6 వార్డులు మహిళ రిజర్వేషన్ కేటా యించగా పురుషులు నామినేషన్ వెయ్యడంతో తిరస్కరణకు గురై య్యాయి. అదేవిధంగా వెంకట్రాంపురం 5 వార్డు ఎస్టి మహిళకు కేటాయించగా పురుషుడు నామినేషన్ దాఖలు చెయ్యగా రిజక్ట్ చెయ్యడం జరిగిందన్నారు. పరిశీలన పూర్తి అయినా వార్డు సభ్యులకు, సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియ ప్రకారం గుర్తులు కేటాయించనున్నట్లు మండల ఎంపీడీవో దీపిక బుధవారం తెలిపారు.

# స్థానికేతంలో విజయడంక మోగించాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**సంగెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** స్థానికేతంలో విజయ డంక మోగించాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. సంగెం, గీసుకొండ మండలాల పరిధిలో గల కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా , బ్లాక్ స్థాయిల మండల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులతో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల అన్నాక సమావేశం వుకల్ క్రాస్ రోడ్డు వద్ద గల ఎస్ఎస్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజా ఓటర్స్ లోకి విస్తృతంగా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ సూచించిన సర్పంచ్ అభ్యర్థులను వారి గెలుపును ఒక సవాలుగా తీసుకొని 109 మంది సర్పంచులను కాంగ్రెస్ శాలువాలతో తన వద్దకు విజయ డంకా మోగిస్తూ తీసుకురావాలని ఆయన అన్నారు. గెలిచి వచ్చిన సర్పంచుల ఆ గ్రామాలకు అధిక నిధులు ఇచ్చే బాధ్యత నాదే అంటూ ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కోవార్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి ప్రయత్నం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోనని పార్టీలో ఉండే ఎంతటి వారినైనా క్షమించమని



వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎవరైనా సేవించి ప్రచారం చేయవద్దని ప్రచారంలో ఇలాంటి దుర్భాష లాంటి పదాలు వాడితో ప్రచారం చేయకూడదని ప్రశాంతయుత వాతావరణంలో ప్రజలకు ప్రజా ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యము, 500 కే గ్యాస్ , సన్నబియ్యం, నాణ్యత గల ఇందిరమ్మ చీరలు రేషన్ కార్డులు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను త్వరలో కల్పించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ తమకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండేటి కొమరారెడ్డి, చాడ కొమరారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గీసుకొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, సంగం మండల కన్వీనర్ కందకట్ల నరహరి, నాయకులు గుమ్మడి హరిబాబు, మెట్టుపల్లి రమేష్, ఏనుమాముల డైరెక్టర్లు నరసింహ అచ్చ నాగరాజు, ఆయా మండలాల తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

## దొరికిన సొమ్మును అప్పగించిన విద్యార్థులు

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** నగరంలోని పెగడపల్లి డబ్బాలు జంక్షన్ లో నిజాయితీకి ప్రతీకగా ఇద్దరు విద్యార్థులు నిలిచారు. ఏకశిల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పూజిత, లిథివిక్ అనే బాలబాలికలు తాము బడికి వెళ్లే ప్రాంతములోని రహదారిపై రూ. 400 నగదును గుర్తించారు. ఆ మొత్తాన్ని ఏమాత్రం ఆలోచించకుండా అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రమేష్ గంగాధర్ కు అప్పగించారు. డబ్బు చిన్నదైనా, పెద్దదైనా నిజాయితీగా ఉండడమే ముఖ్యమని గుర్తించిన విద్యార్థుల ధర్మాన్ని కానిస్టేబుల్ అభినందించారు. విద్యార్థులు అప్పగించిన సొమ్మును పోలీసు స్టేషన్‌లో జమ చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులు పూజిత, లిథివిక్‌ల నిజాయితీని అందరూ ప్రశంసిస్తున్నారు.



## బరిలో నిలిచిన సర్పంచ్ - వార్డు సభ్యుల అభ్యర్థులు

*బచ్చన్నపేట, డిసెంబరు 3 (ప్రభాతవార్త) :*
గ్రామపంచాయతి ఎన్నికల నేపథ్యంలో బచ్చన్నపేట మండలంలోని 26 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు 117, వార్డు సభ్యులు553 పోటి పడుతున్నారు. రేపటి నుండి ఎవరైనా అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ చేసుకుంటే అభ్యర్థులు సంఖ్య తగ్గవచ్చుఅని ఎంపిడివో మమత తెలిపారు. ఆలీంపూర్ సర్పంచ్ అభ్యర్థులు -3, వార్డు అభ్యర్థులు-23, బచ్చన్నపేట సర్పంచ్ అభ్యర్థులు-11, వార్డు అభ్యర్థులు-49, బండనాగారం సర్పంచ్ అభ్యర్థులు-5, వార్డు అభ్యర్థులు-17, బసిరెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థులు-4, వార్డు అభ్యర్థులు-20, బోనకల్లూరు సర్పంచ్ అభ్యర్థులు-3, వార్డు అభ్యర్థులు-15, చిన్నరామన్‌చర్ల సర్పంచ్ అభ్యర్థులు-4, వార్డు అభ్యర్థులు-25, దుబ్బకుంటపల్లి సర్పంచ్ అభ్యర్థులు-3, వార్డు అభ్యర్థులు-18, గంగాపూర్ సర్పంచ్ అభ్యర్థులు-5, వార్డు అభ్యర్థులు-16, గోపాల్‌నగర్ సర్పంచ్ అభ్యర్థులు-5, వార్డు అభ్యర్థులు-17, ఇటికాలపల్లి సర్పంచ్ అభ్యర్థులు-6, వార్డు అభ్యర్థులు-22, కట్కూర్ సర్పంచ్ అభ్యర్థులు-5, వార్డు అభ్యర్థులు-20, కేసిరెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థులు-4, వార్డు అభ్యర్థులు-25, కొడవటూరు సర్పంచ్ అభ్యర్థులు-5, వార్డు అభ్యర్థులు-21, కొన్నె సర్పంచ్ అభ్యర్థులు-4, వార్డు అభ్యర్థులు-25, లక్ష్మాపూర్ సర్పంచ్ అభ్యర్థులు -4, వార్డు అభ్యర్థులు-14, లింగంపల్లి సర్పంచ్ అభ్యర్థులు-6, వార్డు అభ్యర్థులు-38, మన్‌సాన్‌పల్లి సర్పంచ్ అభ్యర్థులు-3, వార్డు అభ్యర్థులు-16, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థులు-6, వార్డు అభ్యర్థులు-18, నక్కవనిగూడెం సర్పంచ్ అభ్యర్థులు-5, వార్డు అభ్యర్థులు-17, నారాయణపురం సర్పంచ్ అభ్యర్థులు-2, వార్డు అభ్యర్థులు-22, పడమటి కేశవపూర్ సర్పంచ్ అభ్యర్థులు-3, వార్డు అభ్యర్థులు-25, పోచన్నపేట సర్పంచ్ అభ్యర్థులు-7, వార్డు అభ్యర్థులు-36, రామచంద్రపురం సర్పంచ్ అభ్యర్థులు-1, వార్డు అభ్యర్థులు-8, సాల్వాపూర్ సర్పంచ్ అభ్యర్థులు-7, వార్డు అభ్యర్థులు-18, తమ్మడపల్లి సర్పంచ్ అభ్యర్థులు-4, వార్డు అభ్యర్థులు-16, వివిఎస్ఆర్ నగర్ సర్పంచ్ అభ్యర్థులు-2, వార్డు అభ్యర్థులు-12మంది బరిలో నిలిచారు.

## బీసీ కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*నర్సంపేట, డిసెంబర్ 3, (ప్రభాతవార్త*
పట్టణంలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వసతి గృహానికి సంబంధించిన విద్యార్థులు, సిబ్బంది వివరాలను, పలు రికార్డులు, వంటగది, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూప్రకారంగా రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు. భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ లో రాసి వేయాలని అన్నారు.

కలెక్టర్ విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తూ....

మీరు సమాజానికి భవిష్యత్ నాయకులు. విద్య ద్వారానే జీవితం మారుతుందని, అవకాశాలు మీ ముందే ఉన్నాయి వాటిని పట్టుకోవాలన్నారు. కష్టపడి చదివితే మీ కుటుంబం, మీ గ్రామం, మీ జిల్లా గర్వపడేలా ఎదగగలరఅని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి పుష్పలత వసతి, తహసీల్దార్, వార్డెన్ నాలుగో తరగతి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభవంతులకు చేయూతనివ్వాలి

**-కృషి పట్టుదల ఉంటే అంగవైకల్యం అడ్డు కాదు**

**-వర్ధన్నపేటలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం వేడుకలు**

*పర్వతగిరి, డిసెంబర్03, (ప్రభాతవార్త*
దివ్యాంగులను అన్ని రంగాలలో ప్రతిభవంతులుగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ ఎం శ్రీధర్ అన్నారు. బుధవారం మండలంలోని విద్య వనరుల కేంద్రంలో గల భవిత సెంటర్‌లో ఐఈఆర్పి




మంజుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగులను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దుటకు బాల్యం నుంచి చేయూతనందించాలని ప్రత్యేక ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు కృషి పట్టుదల ఉంటే, ప్రతిభ వంతులుగా అన్ని అన్ని రంగాలలో రాణిస్తారు అన్నారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సమావేశంలో ఐఈఆర్‌పి మంజుల, ఫిజియోథెరపిస్ట్ స్వాతి, వంశ రాజుల కాలనీ ఉపాధ్యాయులు బి. వెన్నెల ఎంఆర్సి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎన్నికైన ఆర్డీఎఫ్ విద్యార్థులు

*పర్వతగిరి, డిసెంబర్ 3, (ప్రభాతవార్త*
జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలు బుధవారం ఆర్‌డిఎఫ్ ఆర్చరీ అకాడమీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ అకాడమీలకు చెందిన సుమారు 38 ఆర్చరీ క్రీడాకారులు పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ కి చెందిన



సీనియర్ విద్యార్థులు ఆర్చరీ క్రీడలో తమ అద్భుత ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు కూడా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం విశేషం. సీనియర్ ఇండియన్ రౌండ్లో బాలుర విభాగం బి. శర్వన్ కుమార్, ఎండి. బాబా షర్ఫుద్దీన్ అలీ, బి. ఆదర్ష్, బి. అశ్వంత్, జె. అనిల్ కుమార్, పి. చలపతిరాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. బాలికల విభాగంలో రఫీకా, సిహెచ్. స్వరూప, పి. బృందా, జె. మోనిక, జి. షైనీ, ఎల్. అశ్వినీ కూడా ప్రతిభ ఆధారంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు అని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల ఏడవ తారీఖు నుండి 9వ తారీకు వరకు కొల్లూరు, హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలను ప్రారంభించి, ఎంపికైన క్రీడాకారులను పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయాలపై కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్, ఆర్చరీ కోచ్ బండారి భరత్, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఎకడమికేడ్ ప్రవీణ్, ఏవో సతీష్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.




## గుండెపోటుతో ఫోటోగ్రాఫర్ మృతి....

*కేసముద్రం డిసెంబర్ 3 (ప్రభాతవార్త...*
మండలంలోని కేసముద్రం స్టేషన్ కు చెందిన ఫోటోగ్రాఫర్‌కుర్నా నాగేష్ బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం



తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పార్థివ దేహానికి పూల మాల వేసి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ వృత్తిలో ఎంతో చురుకుగా ఉండేవాడని అలాంటి వారు ఇప్పుడు హఠాత్తుగా చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అల్లం నాగేశ్వరావు మండల కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్, మాజీ ఉపసర్పంచ్ ఎండీ రఫీ, ముజ్జు షేక్, ఎండీ సమీర్, హరి కృష్ణ, బానోత్ అభిషేక్, ఉన్నారు...

## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 3 (ప్రభాతవార్త) :*
డిసెంబర్ 7 న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై స్పందించి సానుకూలమైన నిర్ణయాన్ని ప్రకటించాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు ముఖ్యమంత్రి కి లెటర్ ద్వారా విజ్ఞప్తి చేసినారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జనరల్ సెక్రటరీ నరేంద్రనాయక్ అధ్యక్షతన జరిగిన పార్ట్ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు ఆరు నెలల జీతాలు అర్ధాకలి బ్రతుకులుగా మారిపోయినాయి కాబట్టి అర్హత కలిగిన పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేసే విషయంలోనూ పార్ట్ టైం అధ్యాపకులకి ప్రతి పీరియడ్‌కి ఇస్తున్న రెమ్యూనరేషన్ ని 1500 రూపాయలకు పెంచే విషయంలో ముఖ్యమంత్రి ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా సానుకూలమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నామని తెలియజేసినారు. అసోసియేషన్ సలహాదారులు డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 713మంది పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేసినా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా నెలకి 50వేల రూపాయల వేతనం ఇచ్చినా సంవత్సరానికి ప్రభుత్వంపై కేవలం 6నుండి 9కోట్ల రూపాయల అదనపు భారం మాత్రమే పడుతుంది కాబట్టి అధ్యాపకుల సమస్యలపట్ల ముఖ్యమంత్రి సానుకూలమైన నిర్ణయం ప్రకటిస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘంవర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజి నాయక్, ఫైండ్ల కిరణ్, వెన్నంపల్లి విజయకుమార్, తాళ్లపల్లి సంజీవ్, బూర శ్రీధర్, సదానందం, నివాస్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.






## జీపీఓల కాటారం మండల కార్యవర్గం ఎన్నిక

**-కాటారం మండల అధ్యక్షునిగా జాడి రమాకాంత్**

కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



గ్రామ పాలన అధికారులు(జీపీఓ)ల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బందెల జితేందర్, ప్రధాన కార్యదర్శి కొంండ్రా జితేందర్‌ల ఆదేశాల మేరకు కాటారం మండల గ్రామ పాలన అధికారులు(జీపీఓ)ల అసోసియేషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షునిగా జాడి రమాకాంత్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి నీలయ్య, ఉపాధ్యక్షునిగా మానేటి రాజేందర్, కోశాధికారిగా ఎకుల మనోజ్ కుమార్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కాటారం తహశీల్దార్ నాగరాజు, నాయబ్ తహశీల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకన్న, గ్రామ పాలన అధికారులు, జూనియర్ అసిస్టెంట్‌లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడతలో నామినేషన్ దాఖలు

మహదేవపూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త

కాళేశ్వరం గ్రామపంచాయతీ క్లస్టర్ పదిరిధిలో నామినేషన్ దాఖాలు బుధవారం ప్రారంభం అయ్యాయి... కాళేశ్వరం జీపీ సర్పంచి అభ్యర్థిగా నామినేషన్లు 02, మెట్ పల్లి జీపీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్లు 01, ఎడపెల్లి జీపీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్లు 03..మొత్తం క్లస్టర్ పరిధిలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్లు 08 దాఖాలు అయినట్లు వెల్లడించారు.వార్డు మెంబర్ అభ్యర్థిగా దాఖలైన నామినేషన్లు కాళేశ్వరం 2, మెట్ పల్లి 1, కుదురుపల్లి 1, ఎడపెల్లి 8 వచ్చినట్లు తెలిపారు.మొత్తం క్లస్టర్ పరిధిలో వార్డు మెంబర్ అభ్యర్థిగా నామినేషన్లు 12వచ్చినట్లు పేర్కొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించుకోవాలి

**ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి**

మహాదేవపూర్(పలిమెల), డిసెంబర్ 3, ప్రభాతవార్త

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి బుధవారం పలిమెల మండల కేంద్రంలోని సర్వాయిపేటలో నామినేషన్లు పరిశీలన, మహదేవపూర్ మండలంలోని అంబటపల్లి, ఎల్కేశ్వరంలలో నామినేషన్లు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాలను నిశిత పరిశీలన చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో సౌకర్యాలు, నామినేషన్‌ల స్వీకరణ విధానాన్ని సమీక్షి ంచారు. ఆర్.ఓ., ఏఆర్ఓలతో నామినేషన్ పత్రాల పరిశీలన, రికార్డుల నిర్వహణ, నమోదుఅభ్యర్థులకు అందించే మార్గదర్శకాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాల్లో కనీస మోలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎఫ్ ఎస్ టి బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని, స్వాధీనం చేసుకున్న వస్తువులు, చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో పటిష్ట పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

# కొనుగోలు కేంద్రం వద్ద నోటీసు బోర్డులు ఏర్పాటు చేయండి

**రోజువారి కొనుగోలు, చెల్లింపుల వివరాలు పొందుపరచండి**

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

మల్హర్ రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు. మండల పరిధిలోని రుద్రారం, యడ్లపల్లి, కొయ్యూరు, కొండంపేట్, వల్లంకుంట, తాడిచర్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీఎస్ఓ కిరణ్‌కుమార్, తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి శ్రీజ వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు చేశారు. పీపీసి కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ఎఫ్ఏక్యూ గ్రేడ్ వరి మాత్రమే కొనుగోలు చేయాలని ఇన్‌చార్జ్‌లను ఆదేశించారు. తక్కువ ప్రమాణాల ధాన్యాన్ని స్వీకరించరాదని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు ఆలస్యం లేకుండా తరలించాలనీ, కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పీపీసీ కేంద్రంలోరోజువారీ వరి కొనుగోలు వివరాలు, తరలింపు వివరాలు, రైతులకు చెల్లింపుల పురోగతిట్యాబ్‌లో ప్రతిరోజూ తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఆలస్యం లేదా తప్పిదాల జరిగితే సంబంధిత ఇన్‌చార్జ్ లు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి కేంద్రంలో అధికారిక సమాచారం కోసంరోజువారీ కొనుగోలు గణాంకాలు, రేట్లు,రైతుల వివరాలను నోటీసు బోర్డు మీద స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.పర్చేజ్ రిజిస్టర్, రైతుల సమాచార రిజిస్టర్‌లను సక్రమంగా, ప్రతిరోజూ అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన తాగునీరునీడ, కొలతల యంత్రాలు,పారదర్శక తూకం పరికరాలు వంటి నదుపాయాలుఅందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్‌చార్జీలకు స్పష్టం చేశారు. కొనుగోలు కార్యక్రమంలో పారదర్శకత, సత్వర స్పందన, రైతులకు సేవాభావం పిపిసీ ఇన్‌చార్జ్‌ల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నపాటి లోపాలను తక్షణమే సరిదిద్దాలని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం సూచించిన విధంగా పారదర్శకంగా మరియు వేగవంతంగా కొనుగోలు కార్యకలాపాలు కొనసాగాలని తెలిపారు. కేంద్రాల ఇంచార్జిలు కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా బాధ్యతతో సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

## మల్హర్ లో మొదటి రోజు భారీగా నామినేషన్లు

**15 గ్రామపంచాయతీలకు**

**30 సర్పంచ్ పదవికి**

**47 వార్డు మెంబర్ పదవులకు నామినేషన్లు**

మల్హర్ రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో మూడో విడత స్థానిక పంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటిరోజు ( బుధవారం) నామినేషన్ల స్వీకరణ ఉత్సాహంగా సాగింది. మండల వ్యాప్తంగా 15 గ్రామపంచాయతీలు ఉండగా ప్రజల సౌకర్యార్థం వాటిని మూడు గ్రామపంచాయతీలకు ఒకటి చొప్పున ఐదు క్లస్టర్లుగా విభజించి నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మండల కేంద్రమైన తాడిచర్ల క్లస్టర్ కేంద్రంలో సర్పంచ్ పదవికి 6 మరియు వార్డు మెంబర్ పదవికి 20 నామినేషన్లను స్వీకరించడం జరిగింది. అదేవిధంగా పెద్ద తుండ్ల క్లస్టర్ లో సర్పంచ్ పదవికి 2, వార్డు మెంబర్ పదవులకు 4, కొయ్యూరు క్లస్టర్ లో సర్పంచ్ పదవికి 7, వార్డు మెంబర్స్ పదవికి 8 వల్లెం కుంట క్లస్టర్ లో సర్పంచ్ పదవికి 7 వార్డు మెంబర్స్ పదవికి 6 అన్సాన్పల్లి క్లస్టర్ లో సర్పంచ్ పదవికి 8 వార్డు మెంబర్స్ పదవికి 9 నామినేషన్ల చొప్పున మొత్తం సర్పంచ్ పదవికి 30 వార్డు మెంబర్స్ పదవికి 47 నామినేషన్లు స్వీకరించడం జరిగిందని మండల ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ బందోబస్తు నిర్వహించారు బందోబస్తు నిర్వహించారు.

## లారీ డ్రైవర్ పై కేసు నమోదు

మహాదేవపూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన మల్లాడి మహేందర్ రెడ్డి అనే లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా, హై స్పీడ్ తో లారీని నడిపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ పోలీసులు వెల్లడించారు.

## ఆసుపత్రి భవన నిర్మాణాల సమస్య ఉన్న ప్రాంతాలపై నివేదికలు అందజేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



ఆసుపత్రి భవనాల నిర్మాణానికి స్థల సమస్య ఉన్న ప్రాంతాలపై కాటారం సబ్ కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీఓకు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతీ రాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ, ప్రణాళిక శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న పనులు, పురోగతి, నిధుల వినియోగం, భౌతిక ప్రగతి వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాలల్లో రూ.75 లక్షల వ్యయంతో చేపడుతున్న అదనపు తరగతి గదుల భవనం త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. ఈ భవనం చాలాకాలంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోందని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే కృటికల్ కేర్ కేంద్రాన్ని జనవరి నెలలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిబ్బంది సమయ పాలన పాటించాలని, పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, సీపీఓ బాబూరావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ ప్రసాద్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన నేతకాని మహర్ కుల సంఘం నాయకులు

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:




భూపాలపల్లి మున్సిపాలిటీకి నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ కే ఉదయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి బొకేను అందజేశారు ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ కుల సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ గజ్జె రాజు కుమార్, వైస్ ప్రెసిడెంట్ భౌతు విజయ్ కుమార్ జిల్లా యూత్ నాయకులు దుర్గం అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# ముగిసిన స్థానిక సంస్థల నామినేషన్ల ఘట్టం

**-ఈనెల 6న నామినేషన్ల ఉపసంహరణ**

**-అత్యధిక సర్పంచ్ నామినేషన్లు ముచ్చింపుల తండాలో**

నల్లబెల్లి డిసెంబర్ 3 ప్రమాతవార్త




స్థానిక సంస్థలు అయినటువంటి సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నగర రాష్ట్ర ఎన్నికల సంఘం ముగించిన నాటి నుండి నేటి వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్నికల కోలాహలం అధికంగా కనిపిస్తుంది ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీల 252 వార్డులకు రెండవ తేదీ సాయంత్రం వరకు నామినేషన్ల పర్వం కొనసాగింది.మొత్తంగా నామినేషన్ల పర్వం పూర్తి కావడంతో ఎన్నికల అధికారులు ఈ ప్రక్రియను అనుసరించేందుకు నిమగ్నమై ఉన్నారు.మండలంలోని 29 గ్రామ పంచాయతీలు ఉండగా 29 మంది సర్పంచులకు గాను 213 మంది అధికార విపక్ష పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు నామినేషన్లు వేశారు.మండలంలోని మొత్తం 252 వార్డులు ఉండగా క్రస్టర్ల వారిగా ఈ వార్డులకు గాను 677 మంది అభ్యర్థులు వార్డు సభ్యులుగా బరిలో ఉన్నారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధిక నామినేషన్లు కనిపించడంతో అధికారులు అవాక్కయ్యారు.మండలంలోని అన్ని గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా అటు అధికార పార్టీ ఇటు విపక్ష పార్టీలు తీసుకున్నాయి.ఒక్కొక్క పార్టీ నుండి పోటీ తత్వంలో మారి 4నుండి 6 సర్పంచ్ నామినేషన్లు వేయగా ఇదే తరహాలో ఒక్కొక్క వార్డుకు ఒక్కొక్క పార్టీకి సంబంధించిన వ్యక్తులు సుమారు 8 నుండి 10 వరకు నామినేషన్లు వేశారు.ఈ నామినేషన్ల పర్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇబ్బందులు కలగకుండా ఎన్నికల అధికారులతో పాటు రెవెన్యూ పంచాయతీరాజ్ పోలీస్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

**-అత్యధిక సర్పంచ్ నామినేషన్లు ముచింపుల తండాలో**

మండలంలోని చిన్న గ్రామ పంచాయతీలలో ఒకటైన ముచింపుల తండా గ్రామపంచాయతీకి అత్యధికంగా 16 సర్పంచి నామినేషన్లు రావడం గమనర్హం. రెండవ స్థానంలో అరిషనపల్లిలో 13 నామినేషన్లు పడగా మూడవ స్థానంలో మండల కేంద్రంతో పాటు లెంకాలపల్లి గోవిందా పూర్ గ్రామాలలో సర్పంచులకు 11నామినేషన్లు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఉపసంహరణ గడువు మరో మూడు రోజులే ఉండడంతో నామినేషన్ వేసిన అభ్యర్థులు తగ్గేదే లేదంటూ తమ తమ పార్టీలకు చెప్పకనే చెప్పుకుంటూ నాకే అవకాశం వస్తుందని ఎవరి ధీమా వ్యక్తం చేసుకుంటున్నారు.మరోపక్క వార్డు సభ్యుల నామినేషన్లు సైతం ఇదేవిధంగా పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరిది మా వారే వ్యక్తం చేసుకుంటున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీల గుర్తులు లేనప్పటికీ పార్టీ అధినాయకత్వం సూచించిన వ్యక్తులకే సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్ల నామినేషన్లు ఉంటాయని మిగతావారు ఉపసంహరణ లేదా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం కనిపిస్తున్నట్లు తెలుస్తుంది.

**-ఈనెల 6న ఉపసంహరణ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎన్నికల సంఘం ఉపసంహరణ కోసం ఈనెల 6వ తేదీ ని నిర్ణయించింది.దీంతో ఇదే రోజు ఉపసంహరణ తోపాటు ఎన్నికల బరిలో ఎవరుంటారో అనే ఉత్కంఠకు తెరలేవనుంది.ఈ నేపథ్యంలో ఈనెల 14న సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుల ఎన్నిక నిర్వహించడంతోపాటు అదేరోజు ఫలితాలు వెలబడే అవకాశం ఉన్నందున అటు అధికార ఇటు విపక్ష పార్టీల మధ్య నేటి నుండి ఎన్నికల జరిగేది నాటి వరకు ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

## సీఎం సభకు భారీగా తరలిరండి

**-పీసీసీ సభ్యులు పెండం రామానంద్**

నర్సంపేట,డిసెంబర్3,ప్రభాతవార్త



నర్సంపేటలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిసిసి సభ్యులు పెండం రామానంద్ అన్నారు.బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి తెలిపారు.డివిజన్లోని ఆరు మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రయాకుబ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు రాజేందర్,మాజీ కౌన్సిలర్లు వేముల సాంబయ్య గౌడ్, ఎలకంటి విజయ్, సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలి

**-బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**

నర్సంపేట డిసెంబర్ 3 ప్రభాతవార్త



హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు,జిల్లా పార్టీ మేరకు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి సీఎం వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.సీఎం రేవంత్ రెడ్డి హిందువులపై చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి.హిందువుల గౌరవాన్ని అవమానించేలా చేసిన ఈ అనుచిత వ్యాఖ్యలపై సీఎం వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మల్లయ్య,కుంభం కోమల్ రెడ్డి,శీలం సత్యనారాయణ,మల్యాల సాంబమూర్తి,పొనుగోటి రవీంద్ర చారి,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత,కందికొండ శ్రీనివాస్,కీసరి సాంబరాజు,బట్టు మదన్,వరంగల్ జిల్లా యువ మోర్చా నాయకులు అచ్చ దయాకర్,జూలూరు మనీష్ గౌడ్,ఎర్ర రాజు,పల్లకొండ శ్రీను, పట్టణ ఉపాధ్యక్షులు విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు,ముత్యాల శ్రీనివాస్,శివ, చిలువేరు అన్వేష్, నర్సంపేట పట్టణ, రూరల్ బిజెపి,యువ మోర్చా నాయకులు అందరూ పాల్గొన్నారు.

## నామినేషన్ల పరిశీలన పారదర్శకంగా జరగాలి

**-ఎన్నికల పరిశీలకులు బాల మాయాదేవి ఐఏఎస్**


నల్లబెల్లి, డిసెంబర్3,ప్రభాతవార్త

గత రెండు రోజులుగా జరిగిన నామినేషన్ల పర్వంలో వాటి పరిశీలన పారదర్శకంగా జరగాలని ఎన్నికల పరిశీలకులు బాల మాయాదేవి ఐపీఎస్ పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామంలో నామినేషన్ పరిశీలన కార్యక్రమం ఎన్నికల అధికారులు చేపట్టగా ఆ నామినేషన్ల కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు బాల మాయాదేవి ఐఏఎస్ బుధవారం సందర్శించడంతోపాటు సంబంధిత అధికారులను నామినేషన్ల సరలిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచన మేరకు నిబంధనలకు అనుగుణంగా నామినేషన్లు వేసిన అభ్యర్థుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రతి పత్రం సరిగా ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పరిశీలన జరగాలన్నారు.ఈ పరిశీలనలో నామినేషన్ వేసిన అభ్యర్థులకు సందేహాలు ఉన్నట్లయితే నేరుగా వాటికి సంబంధించిన సందేహాలను అవగాహన కల్పించే విధంగా ఎన్నికల అధికారులు తెలియజేయాలన్నారు.వీరి వెంట తాసిల్దార్ ముప్పుకృష్ణ ఎంపీడీవో శుభ నివాస్. రెవిన్యూ పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## వికలాంగులకు సమాజంలో సముచిత స్థానం కల్పించాలి


నల్లబెల్లి,డిసెంబర్ 3,ప్రభాతవార్త



వికలాంగులకు సమాజంలో సముచిత స్థానం కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికిరత్నం మాదిగ, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య లు అన్నారు.నల్లబెల్లి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం ఆవరణంలో పులి రమేష్ విహెచ్పిఎస్ మండల అధ్యక్షుని అధ్యక్షతన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో వికలాంగులు అనేవారు శారీరక వికలాంగులు మాత్రమే కాకుండా వారిని సమాజంలో సముచిత స్థానం కల్పించి వివక్షతలేని సమాజం ఉద్భవించుటకు సమాజంలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని విజ్ఞానం అనేది ఎవరి సొత్తు కాదని విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ఐదు శాతం రిజర్వేషన్ను ప్రభుత్వాలు అందించాలని ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో వికలాంగులందరినీ సకలాంగులతో సమానంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని వికలాంగులు నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న సమాజం ఉద్భవిస్తుందని వికలాంగులు ఉన్నతమైనటువంటి విద్యలను అభ్యసించి పోటీ ప్రపంచంలో తట్టుకునే శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి ఒకరి సస్పెండ్

ఖానాపురం,డిసెంబర్3,ప్రభాతవార్త



అశోకనగర్ గ్రామస్థుడైన బండి వెంకన్న పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున అతనిని బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్ నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ నుండి అతని ప్రాథమిక సభ్యత్వం రద్దుపరుస్తూ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు,ఇకముందు అతనికి పార్టీతో ఎలాంటి సంభంధం లేదని ఆయన పేర్కొన్నారు.

# మేడారం జాతరకి విద్యుత్ సరఫరా ఏర్పాట్లు వేగవంతం

**ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్**

**జంపన్న వాగు వద్ద మొదటిసారిగా 6 టవర్ల నిర్మాణం**

**కొత్తగా 33/11 కెవి నార్లాపూర్ సబ్‌స్టేషన్ అందుబాటులోకి**

**సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద కవర్డ్ కండక్టర్ ఏర్పాటు**

**మేడారం జాతర విద్యుత్ పనుల పురోగతిపై సమగ్ర సమీక్ష**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ప్రతి రెండు సంవత్సరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే మేడారం కుంభమేళా జాతరకు యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ములుగు సర్కిల్ పరిధిలోని మేడారం 33/11 కెవి సబ్‌స్టేషన్ వద్ద



అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 8 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ పనులు పూర్తి కాగా, భక్తుల రద్దీ పెరిగే సందర్భంలో విద్యుత్ లోపాలు లేకుండా ఉండేందుకు 70 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 25 కిలోమీటర్ల మేర లైన్ పనులు పూర్తి అయినట్టు వెల్లడించారు. మిగిలిన పనులను ఈ నెల 20వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎలాంటి రాజీపడవద్దని, భక్తులకు సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. అదనంగా సమ్మక్క సబ్‌స్టేషన్‌లో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు జరుగుతోందని, విద్యుత్ అంతరాయం లేకుండా ఉండటానికి జంపన్న వాగు వద్ద 6 టవర్ పోల్స్ నిర్మాణం చేపట్టగా, అందులో 4 టవర్లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న 33/11 కెవి నార్లాపూర్ సబ్‌స్టేషన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు. పస్రా సెక్షన్ ఆఫీస్‌లో నిర్మిస్తున్న కంట్రోల్ రూం, డ్యూటీ రూం పనులను స్వయంగా పర్యవేక్షించారు. అలాగే గట్టమ్మ ఆలయం వద్ద నిర్మిస్తున్న 33/11 కెవి కొత్త సబ్‌స్టేషన్ కూడా జాతర సమయానికి తప్పకుండా ప్రారంభం కావాలని సూచించారు. లక్షలాది భక్తులు వచ్చే ఈ జాతరలో ఎటువంటి విద్యుత్ సమస్యలు రాకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, జాతర విజయవంతం కావడానికి విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అందువల్ల ప్రతి పని నాణ్యతతో, సమయానికి పూర్తి కావాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఈ ఆనందం, డీఈలు సదానందం, పురుషోత్తం, ఏడీఈ రాజేష్, వేణుగోపాల్, సందీప్ పాటిల్ ఈ ఈ సివిల్ వెంకట్ రామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నామినేషన్ల షురూ

ప్రభాతవార్త వాజేడు



గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్లు నేడు ప్రారంభం అవడంతో మొదటిరోజు సర్పంచ్ సర్పంచ్ అభ్యర్థులుగా ఐదుగురు నామినేషన్ వేయగా పద్నాలుగు మంది వార్డ్ మెంబర్ లుగా నామినేషన్ దాఖలు చేశారు. మండల వ్యాప్తంగా పదిహేడు గ్రామ పంచాయతీల గాను మొదటిరోజు పేరూరు గ్రామపంచాయతీకి రెండు, చింతూరు, పూసూరు, అయ్యవారిపేట గ్రామ పంచాయతీలకు ఒక్కొక్కటి చొప్పున నామినేషన్లు దాఖలు అయ్యాయి. వార్డు మెంబర్ లుగా పేరూరు తొమ్మిది, అయ్యావారిపేట ఐదు నామినేషన్లు వచ్చాయి. మండల వ్యాప్తంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్య పోటీ ఉండగ సిపిఎం పార్టీ కూడా తమ అభ్యర్థులను రంగం లోకి దింపనుంది. గెలుపు పై ధీమాతో కాంగ్రెస్ ఉండగా మొదటిరోజు పేరూరులో తమ అభ్యర్థి గొడ్డె వరలక్ష్మి భారీగా జన సమూహంతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. పలుచోట్ల ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీలు ఏకగ్రీవం కోసం ప్రయత్నిస్తున్నారు.

## ఇది మన జాతర ఒకే జట్టులా కలిసి పని చేద్దాం

**జిల్లా ఎస్పి కేకాన్ సుధీర్ రామనాథ్**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.




జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించనున్న మేడారం మహా జాతర విజయవంతం కోసం అవసరమైన సమన్వయ చర్యలపై జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ బుధవారం మేడారం సమ్మక్క సారలమ్మ పూజార్లతో, అభ్యుదయ సంఘం యువతతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్నాథ్ మాట్లాడుతూ...ఇది మన జాతర.. అందరం ఒక జట్టులా కలిసి పనిచేస్తేనే జాతర విజయవంతమవుతుందన్నారు. గత పుణ్యం వల్లే ఈ జాతర లో తల్లులకు సేవ చేసే అదృష్టం మనందరికీ లభించిందన్నారు. సమన్వయం – భద్రతపై కీలక సూచనలు. పూజారులు, యువత కోసం ప్రత్యేక పాసులు జారీ చేసి పూజారులు, యువత, పోలీస్ శాఖ మధ్య సమన్వయ లోపం లేకుండా కృషి చేస్తానని సూచించారు. ఈ సంవత్సరం మేడారం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతుండటంతో భక్తుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు ఇందుకోసం 10,000 మందికి పైగా పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో సమీక్షించి, పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తయ్యేలా విజ్ఞప్తి చేస్తానని ఎస్పీ అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ – పార్కింగ్ ఏర్పాట్లు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు పార్కింగ్ సమస్యలు లేకుండా మెరుగైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జాతరకు వచ్చే ప్రతి భక్తుడు సులభంగా దర్శనం చేసుకుని సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేలా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పూజారులు, యువత, మేడారం ప్రజలు, పోలీసులు ,అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేసి, ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఒక కుటుంబంలా పని చేసి మహా జాతరను విజయవంతం చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ పూజారులు, గోవిందరాజు, పగిడిద్ద రాజు పూజారులు ములుగు డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ దయాకర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, అభ్యుదయ యూత్ యువత కన్నెపల్లి యువత తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి పై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన పోషాలు సర్పంచ్ అభ్యర్థి గా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారని. నామినేషన్ పత్రాల్లో ఎన్నికల నియమాల ప్రకారం స్థిర ఆస్తుల, నేర చరిత్ర ను సెల్ఫ్ అఫడవిట్ లో తెలియజేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా తన నేర చరిత్ర ను గోప్యత పాటించారని గ్రామానికి చెందిన వీరబోయిన మధుకర్ ఆరోపించాడు. విషయం తెలుసుకున్న మిగతా సర్పంచ్ అభ్యర్థులు బుధవారం వెంకటాపూర్ మండల కేంద్రం చేరుకొని పోషాలు పై లిఖితపూర్వకంగా ఆర్ వో కి ఫిర్యాదు చేయడంతో పాటు ఆయన చరిత్రకు సంబంధించిన పూర్తి ఆధారాలను ఎన్నికల అధికారులకు అందజేశామని పేర్కొన్నారు. నామినేషన్ పత్రంలో తన నేరచరిత్రను పొందుపరచక పోవడం నేరమని ఎన్నికల నియమాలి ప్రకారంగా ఎన్నికల సంఘం అధికారులను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు. అయినప్పటికీ ఎన్నికల అధికారులు పోశాలుకు ఎందుకు మద్దతిస్తున్నారో అర్థం కావడం లేదనివాపోయారు. . ఆర్వో ఈ అంశంపై చర్యలు తీసుకోకపోతే ఆర్డీవో తో పాటు జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు మధుకర్ వెల్లడించారు. అవసరమైతే ఈ అంశంపై కోర్టుకు కూడా పోయేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మిగతా సర్పంచ్ అభ్యర్థులు తెలిపారు. . ఆరోపణ నేపథ్యంలో సదరు అభ్యర్థి ఎలాంటి కేసులు లేవని సర్టిఫికెట్ తీసుకురావాల్సి ఉంటుందని అలాంటిదేమీ చెప్పకుండా తాత్సారం చేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థి పోశాలు పై రేగొండ, ఘనపూర్, హసన్ పర్తి, కేయూ, ఎనమాముల పోలీస్ స్టేషన్లలో పలు కేసులు ఉన్నాయని, పలుమార్లు జైలుకు సైతం పోయి వచ్చాడని మధుకర్ తో పాటు తోటి అభ్యర్థులు ఆరోపిస్తున్నారు.



## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు, క్యారమ్, మ్యూజికల్ చైర్ తదితర ఆటలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థుని, విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఏదో ఒక అవయవం లోపం ఉండడం వలన వారిని తక్కువ చేసి చిన్నచూపు చూడడం సమంజసం కాదని ఎంతోమంది దేశంలో గాని ప్రపంచంలో విద్యను నమ్ముకుని చాలామంది ఉన్నతమైన స్థానంలో దివ్యాంగులు ఉన్నారని వారికి తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా వారిపై చొరవ చూపి వారు కూడా సాటి విద్యార్థి వలె అన్ని రంగాల్లో ముందుండే విధంగా కృషి చేయాలని ఎంఈఓ తెలిపారు. దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రకాలుగా సదుపాయాలను కల్పిస్తుందని వారి తల్లిదండ్రులు !! పిల్లలపై శ్రద్ధ చూపకుండా ఉండకూడదని వారు కూడా మంచి ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ..ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,, ఉపాధ్యాయులు రాజయ్య, స్వప్న, సుమలత, ఐఆర్పీలు గంగాధర్, సుకన్య, సీఆర్పీ కుమార్ పాఠ్య దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డి ఎం కు విశేష స్పందన

ములుగు బ్యూరో ప్రభాత వార్త :

బుధవారం వరంగల్ టూ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ డి.ఎం . కు విశేష స్పందన లభించిందని వరంగల్ టు డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. .మొత్తం పదిమంది కాల్ చేయడం జరిగిందని, అందులో ఎక్కువగా పొట్లాపూర్ కి ఇంకొక ట్రిప్పు పెంచాలని ప్రయాణికులు కోరారని తెలిపారు. మరియు ఘట్టమ్మ పాయింట్ వద్ద బస్సు ఆపడం లేదని, బస్సులను సమయానుకూలంగా ఆపరేట్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారని అన్నారు.. దీనికి డి.ఎం. స్పందించి త్వరలో మీ సమస్యలను అన్నింటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఎం రవిచందర్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ భవాని మరియు కస్టమర్ రిలేషన్ కోఆర్డినేటర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన

**పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి**

**జిల్లాకు ఒక ఆత్మగౌరవ భవనం కట్టిస్తాం**

**పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య**

**ములుగు జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా పల్నాటి నాగేశ్వరరావు, సాయిని శ్రీనివాస్.**



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

సకల సామాజిక రంగాల్లో పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం జరిగిన పెరిక కుల ములుగు జిల్లా సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెరిక కుల ఐక్యతతోనే హక్కులు సాధించవచ్చని, ప్రభుత్వ సహకారంతో తెలంగాణలో ప్రతి జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనాలను నిర్మించడమే లక్ష్యంగా రాష్ట్ర సంఘం పనిచేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగం పునాదిగా జీవనం కొనసాగిస్తున్న పెరిక కులస్తులు ఇటీవలి కాలంలో రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని, పెరిక కులస్తులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్ మాట్లాడుతూ రానున్న కాలమంతా బి.సి శఖమని, పెరిక కులస్తులు సామాజిక చైతన్యంతో రాజకీయ వాటా సాధించాలని, సకల అభివృద్ధికి రాజకీయాలు పునాదని అలాంటి రాజకీయాల్లో, సామాజిక ఉద్యమాల్లో పెరిక కులస్థుల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు కావస్తున్నప్పటికీ బి.సి లు మోళిక రంగాల్లో వెనకబడ్డారని, రాజకీయాల్లో వాటా దక్కడం లేదని, చట్ట సభల్లో సమాన వాటా లేదని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బి.సి రిజర్వేషన్ల కోసం జరిగే పోరులో పెరిక కులస్తులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ, రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీ   ్మనారాయణ, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రంగారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పని సతీష్, నాయకులు పూజారి సమ్మయ్య, చిలకమారి పుల్లయ్య, దంతెనపల్లి నరేందర్, చిలకమారి రాజయ్య, సాయిని మహేశ్వర్, చిలకమారి సతీష్, దంతెనపల్లి భద్రయ్య, ఎర్రంగారి సురేశ్, ముత్తినేని ఆదినారాయణ, ఆకుల శ్రీనివాస్, ఆకిరెడ్డి లక్ష్మీ   ్మనర్సయ్య తదితరులు పాల్గొన్నారు. పెరిక కుల ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పల్నాటి నాగేశ్వరరావు, సాయిని శ్రీనివాస్ లు ఎన్నిక. ములుగు జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులుగా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన పల్నాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సాయిని శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా ధర్మపురి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా పూజారి సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోబడిన పల్నాటి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ములుగు జిల్లాలోని పెరిక కులస్థుల ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి పెరిక విద్యార్థులకు చేదోడుగా నిలుస్తానని అన్నారు. వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతంలో బి.సి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. త్వరలోనే ములుగు జిల్లా పూర్తి కమిటీని నియమించి భారీ బహిరంగ సభ పెడతానని అన్నాడు. కొత్తగా ఎన్నికైన జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులు సంగని మల్లేశ్వర్, లక్కర్సు ప్రభాకర్ వర్మ, ధనేకుల కృష్ణ, కోట మల్లికార్జున్, కర్రే సురేందర్, చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, సంగని హరికిషన్, గంప నాగరాజు, శ్రీధర్ల జగదీశ్వర్, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్, అంకత మల్లికార్జున్ రావు, బియ్యాని శివకుమార్ బోడకుంటి సుధాకర్ లు అభినందనలు తెలిపారు.

# ఏటూరునాగారం వార్త

## అంతర్జాలంలో జవహర్ నవోదయ విద్యాలయ హాల్ టికెట్లు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

జవహర్ నవోదయ విద్యాలయ వరంగల్ జిల్లాలో 202627 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష 13 డిసెంబర్ 2025 వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించబడును. ఈ ప్రవేశ పరీక్షకు 5648 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రవేశ పరీక్షను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 28 సెంటర్లలో నిర్వహించుటకు కావాలసిన అన్ని ఏర్పాట్లు జవహర్ నవోదయ విద్యాలయ, వరంగల్ వారు చేసినారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆన్ లైన్ www.navodaya.gov.in లో హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలి. అభ్యర్థులు సంబంధిత వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొనేటప్పుడు వచ్చిన రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీని సమర్పించి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలి. ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు విద్యాలయ హెల్ప్ లైన్ నెంబర్ 9110782213 కి ఫోన్ చేసి తమ వివరాలు తెలిపి హాల్ టికెట్ ను పొందవచ్చును అని విద్యాలయ ప్రధానాచార్యులు బి.పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణా రాష్ట్ర సాధనకు అశువులు బాసిన శ్రీకాంత చారికి ఘన నివాళి

మంగపేట డిసెంబర్3, ప్రభాతవార్త,

స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరుడు శ్రీకాంతాచారి పదహారవ వర్ధంతి సందర్భంగా వీరుడికి ఘన నివాళులు అర్పించిన మంగపేట మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో 2009 డిసెంబర్3 న తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన తొలి అమరుడు. శ్రీకాంతాచారి వర్ధంతి నీ కమలాపురం అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించుకొనిఉద్యమకారులకు న్యాయ మైన గుర్తింపు తెలంగాణ ఉద్యమ సమయంలో పునాది రాళ్లుగా ఉన్న ఉద్యమకారులకు ఇప్పుడున్న ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులకు, కవులకు అప్పుడు వార్తలు అందించిన మీడియా మిత్రులకు కళాకారులకు ఒక్కొక్కరికి 10 లక్షలు రూపాయల ఆర్థిక సాయం కూడా ప్రకటించాలి. ఉద్యమకారులకు పింఛన్, ఇంటి స్థలం, వైద్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారులు కోరుతున్నారు. అదేవిధంగా డిసెంబర్ 3నీ ఉద్యమకారుల దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించి అధికారికంగా ఈ కార్యక్రమం ప్రభుత్వమే చేసి ఈరోజు సెలవు దినంగా ప్రకటించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ మండల కన్వీనర్ గాదె శ్రీనివాస చారి. కో కన్వీనర్ ఈదునూరి రవీందర్. జిల్లా ఉపాధ్యక్షులు .కుంట ఏడుకొండలు. గౌరవ అధ్యక్షులు. పప్పు వెంకట్ రెడ్డి. చిలకమర్రి రాజేందర్. కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు .ఎస్.కె కుర్బాన్ అలీ.బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు. తుక్కాని శ్రీనివాస్ .చీకుర్తి సుధాకర్ .గుడిసేవ నాగేశ్వరరావు. గూడా వాసుదేవ మూర్తి .మండల రవీందర్ .చల్లా గరుగుల తిరుపతి .పగడాల వెంకట్ రెడ్డి .గంగుల శ్రీనివాస్ .దంతనపల్లి నరేందర్. చిలకమర్రి లక్ష   ్మయ్య. యాస నాగేంద్ర .గుల్ల గట్టు విజయరావు.గోస్కుల లక్ష్మి   ్మ .అనురాధ .ఝాన్సీ .తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు సాధికారతే లక్ష్యంగా పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

దివ్యాంగుల సాధికారతే లక్ష   ్యంగా పని5చేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులదని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యం" తో ములుగు జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.దివ్యాంగులు ఉపాధి హామీలో కూడా నిర్దేశించిన లక్ష   ్యం మేరకు పనిదినాలు పూర్తిచేయాలని,అలాగే దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయి. కాబట్టి వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. ములుగు జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని, అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను వెలికితీసే విధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటుచేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షి   ంచారు. దివ్యాంగుల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, అర్హులైన దివ్యాంగులు వాటిని వినియోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటివరకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు.డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులు తాము ఒంటరి అన్న భావనలో ఎప్పుడూ ఉండరాదని, సమాజం కూడా వారికి తోడుగా, వారి ఎదుగుదలలో అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమ ముఖ్య నేపథ్యం అయిన "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం" అనే నినాదం స్ఫూర్తిగా డిఆర్డిఏ ద్వారా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, తద్వారా దివ్యాంగులు ఐక్యతతో వారి సమస్యలపైన చర్చించుకునే వీలుండడంతో పాటు, ఎవరిపైనా ఆధార పడకుండా ఈ సంఘాల ద్వారా దివ్యాంగులు అంతా కలిసికట్టుగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం కోసం డి ఆర్ డి ఏ ద్వారా జిల్లాలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ సంయుక్తంగా మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ న్యూనతతో కాకుండా ధైర్యంగా లక్ష   ్యం వైపు అడుగువేయాలని సూచించారు. ఒకప్పుడు సమాజంలో దివ్యాంగులు అంటే చిన్న చూపు ఉండేదని, సామాజిక అభివృద్ధి, అందరూ చదువుకోవడం తో ముఖ్యంగా దివ్యాంగుల్లో తమ హక్కులపై స్పష్టమైన అవగాహన, ఆత్మ గౌరవం పై బలమైన పట్టుదల ఏర్పడిందని అన్నారు. దివ్యాంగుల సంరక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు 2016వ సం.లో ప్రత్యేక చట్టాన్ని చేయడం జరిగిందని, ఈ చట్టాన్ని దివ్యాంగులు తప్పక వినియోగించుకోవాలని సూచించారు. అలాగే దివ్యాంగుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఈ చట్టంపై క్షేత్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, బ్యాంక్ తో సంబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా ఋణాలు మంజూరు చేసేలా చూడాలని, దివ్యాంగులకు ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని. డిఆర్డిఏ, ఏపిడి లు, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పూజరి మాణిక్యం, కనకం రాజు, సంఘం సభ్యులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కార్యక్రమ ఇంచార్జ్ నాగేంద్ర, కొర్ర శంకర్, మహమ్మద్ మీర్జా బేగ్, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి సిపి ఓ ఓంకార్, డి సి పి యు, సి హెచ్ ఎల్, సఖి విభాగాల సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అద్భుతాలు సృష్టించగలరు

**ధర్మసాగర్ నవంబర్ 3 (ప్రభాతవార్త)**

:ప్రపంచ ద్విన్వ్యగ్ర దినోత్స్నవ పురస్కరించుకొని ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయురాలు సరస్వతి సమన్వయకర్తగా మండల విద్యాధికారి అధ్యక్షతన ప్రపంచ దివ్యంగుల దినోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దివ్యంగుల దినోత్సవం మన సమాజంలో సమానత్వం సానుభూతి అందరికీ అందుబాటు అనే విలువలను గుర్తుచేస్తుంది. దివ్యాంగుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పునరావాస



సేవలు అందిస్తున్నది వాటిని అందిపుచ్చుకొని దివ్యాంగ విద్యార్థులు తమ జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ సుధా చంద్రన్ స్టీఫెన్ హాకింగ్ లాంటి దివ్యాంగులు వారి వారి రంగంలో ప్రపంచ గుర్తింపు పొందారు. వారి స్ఫూర్తితో ఆకాశమే హద్దుగా ఎదగాలని అన్నారు .

## చిత్రం ఉద్యమ సజీవ దృశ్యం

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

**డిసెంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హనుమకొండ బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం భాగంగా ఫొటో ఎగ్జిబిషన్ !! కేసీఆర్ పై రాసిన పుస్తకాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రొఫెసర్ శోభ హాజరై ఫొటో ఎగ్జిబిషన్ !! కేసీఆర్ పై రాసిన పుస్తకాల ప్రదర్శనను ప్రారంభించారు. ఉద్యమ నాటి ఫోటోలను ఆసక్తిగా తిలకించారు.అనంతరం తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతా చారి చిత్రపటానికి పూల మాలలు



వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కేసీఆర్ దీక్షా, అమరుల త్యాగం, సకల జనుల పోరాటంతోనే స్వరాష్ట్రం సిద్ధించిందని అన్నారు.

## స్వచ్ఛమైన గాలిని కోరితే ఈ దేశంలో ఉపా,దేశద్రోహం కేసులు పెడతారా

**.డిసెంబర్ 3 ప్రభాతవార్త హన్మకొండ టౌన్**

బుధవారం పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఢిల్లీలో కలుషితమైన గాలికి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థి సంఘం నాయకులపై మోపిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలంటూ పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. .దేశంలో పౌర హక్కులు ప్రజాస్వామ్యం ఈ బీజేపీ పాలనలో ఎంత గొప్పగా అమల్లో అర్థమవుతుంది. బిజెపి దేశ ప్రజల కొరకు కాకుండా రక్షణ బలగాలను తన




గుప్పట్లో ఉంచుకొని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నది. ఈ విధమైన వైఖరిని ప్రజలు మేధావులు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వంగెటి మోహన్, యూనివర్సిటీ నాయకులు రాజేష్, రాంబాబు, హరిప్రసాద్, జయ చందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన దివ్యాంగుల సాంస్కృతిక ప్రదర్శనలు

**హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 03.**

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళా, శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దివ్యాంగుల నుండి నేర్చుకోవాల్సిన చాలా విషయాలు మనకెంతో ఉన్నాయని, ఇక్కడ మీరు చేసిన ప్రదర్శనలతో తెలుస్తుందని పేర్కొన్నారు. ఏదో కావాలి అనుకునే మిగతా వారి కంటే ఉన్నంతలోనే మీరంతా ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తుందన్నారు. పెన్షన్లు, భవిత కేంద్రాలు, స్కాలర్ షిప్పులు, ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు, విద్యా, ఉపాధి, గృహ కల్పనలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మనమున్న ఈ సమాజంలో మీరు కూడా ఎంతో ముఖ్యమైన భాగం అని పేర్కొన్నారు. సమాన గౌరవం ఇస్తే అందరికన్నా



చాలా వేగంగా ముందుకు వెళ్తారనే ఉద్దేశంతోనే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలామంది ఎన్నో నైపుణ్యాలు కనబరిచారని, మంచి చిత్రకారులు, డాన్సర్లు సింగర్లు ఉన్నారని చెప్పారు. దివ్యాంగులు కృషి పట్టుదలతో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దివ్యంగుల శక్తి సామర్థ్యాలకు ఎలాంటి పరిమితులు, హద్దులు లేవని అన్నారు. మనం అనుకుంటే తప్ప శక్తి సామర్థ్యాలకు ఎలాంటి పరిమితులు లేవని చెప్పారు. అందుకు సమాజానికి మీరే ఉదాహరణ అని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున దివ్యాంగులకు సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం కోసం అంబేడ్కర్ భవన్, కలెక్టరేట్ లో ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.

## మామునూరు పశువైద్య కళాశాల వారి చేత ఉచిత పశువైద్య శిబిరం

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 3**

తిర్మైపల్లి, రాయపర్తి మండలం, వరంగల్ డిసెంబర్ 3, 2025: పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం (విలీలీ) భాగస్వామ్యంతో తిరుమలయపల్లి లో నిర్వహించిన బృహత్తర ఉచిత పశువైద్య చికిత్స శిబిరం రైతులకు గొప్ప చేయూతగా నిలిచింది. పశుసంవర్ధక శాఖ వరంగల్, కారస్, సంస్థలు ఈ కార్యక్రమానికి కీలక సహకారం అందించాయి.ఈ శిబిరంలో మొత్తం 240 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించబడ్డాయి!!40 ఆవులు, 75 గేదెలు, 105 మేకలు మరియు గొర్రెలు మరియు 20 కోళ్లకు శిబిరంలో చికిత్స మరియు నట్టల నివారణ మందులు , గర్భ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగా నిర్వహించారు.అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, జనన సంబంధిత సమస్యలు, గాయాలు, సంక్రామక వ్యాధుల వంటి అనేక సమస్యలకు నిపుణులు సమర్థవంతమైన సేవలు అందించారు.ఈ శిబిరంలో గేదెలల్లో రిల్లా ఆపరేషన్లు నిర్వహించబడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ శస్త్రచికిత్సల ద్వారా గేదెల ఆరోగ్య సమస్యలకు తక్షణ మరియు సమర్థవంతమైన పరిష్కారం అందింది.అలాగే, అధిక పాల దిగుబడి కోసం రైతులు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై నిపుణులు విలువైన సూచనలు అందించారు.ఈ శిబిరంలో మామునూరు పశువైద్య కళాశాల నుండి మొత్తం 31 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొని, పశువైద్య సేవలలో విలువైన ప్రాక్టికల్ అనుభవాన్ని పొందారు.






## కేసీఆర్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి

**డిసెంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ లో భాగంగా ఈ నెల 5న పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న వ్యాస రచన పోటీల పోస్టర్ ను మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ బీఆర్ఎస్వీ నేతలతో కలిసి బుధవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 60 ఏండ్ల తెలంగాణ గోసను తీర్చిన ఉద్యమ నేత కేసీఆర్ అని అన్నారు. 14 ఏండ్ల తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటునకు జరిపిన పోరు, 10 ఏండ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది. కేసీఆర్ గారి పట్టుదల, లక్ష్య సాధన, పోరాట పటిమ విద్యార్థులకు చదువుల్లో కష్టపడడానికి స్ఫూర్తిని ఇస్తుంది తెలిపారు. వ్యాస రచన పోటీల ద్వారా విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని, పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు. కాగా దీక్షా దివస్ లో భాగంగా ఈ నెల 5న శుక్రవారం రోజున బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష అనే అంశం పై ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నారు. నాయకులు పులి రజినీకాంత్, వెంకన్న, జానకి రాములు, నాయీముద్దీన్, మనోజ్ కుమార్, సదాంత్, ఖలీల్, శ్రీధర్, శ్రీకాంతా చారి, చందర్, పుల్లయ్య, రమేష్, బుద్దె వెంకన్న, హరినాథ్, ప్రభాకర్, కొండ్ర శంకర్, రాజు, బీఆర్ఎస్వీ నాయకులు బైరపాక ప్రశాంత్, సూర్య కిరణ్ వర్మ, గంధ్రకోట రాకేష్ యాదవ్, వీరాస్వామి, పస్తం అనిల్, స్నేహిత్, రాజేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయూ మహా ధర్నా కు భారీగా తరలిన జర్నలిస్టు నాయకులు

**డిసెంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

జర్నలిస్టుల సమస్యల సాధనకు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మహా ధర్నాకు బుధవారం హనుమకొండ జిల్లా నుండి భారీగా జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఉదయం 7 గంటలకు హనుమకొండ హరిత కాకతీయ హోటల్ నుండి బయలుదేరి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయంకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. హనుమకొండ జిల్లా నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్, కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి, నార్లగిరి యాదగిరి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, సాయిరాం, వలిశెట్టి సుధాకర్, కె.దుర్గా ప్రసాద్, ఎండి నయీం పాషా, శ్రీహరి రాజు, బి. విజయ్ రాజ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డిసెంబర్ 3, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సైబర్ నేరాలు అరికట్టాలని బుధవారం హనుమకొండ ప్రభుత్వం జూనియర్ కాలేజీలో సైబర్ అవగాహన కార్యక్రమం హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ సి పి సిసిపిఎస్ వరంగల్ గిరి కుమార్ ప్రసంగిస్తూ, సైబర్ మోసాలలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సైబర్ ఫ్రాడ్ జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేయడం, అలాగే [illegible] లో లేద టీజీ సి.ఎస్.బి వెబ్‌సైట్ లోని చాట్‌బాట్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని ప్రజలందరూ సైబర్ క్రైమ్ మీద అవగాహన కలిగి ఉండాలని ఇకపై సైబర్ క్రైమ్ జరగకుండా స్టాప్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, సి సి ఎస్ ఇన్‌స్పెక్టర్ గోపి , సైబర్ క్రైమ్స్ సిఐ అశోక్, ఎస్.ఐ. శివకుమార్, స్టాఫ్ సభ్యులు, కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మరియు దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తడిపొడి చెత్తను వేరుగా అందించాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**వరంగల్ సిటీ డిసెంబర్ 3 ప్రభాతవార్త**



తడి పొడి చెత్తను వేరుగా అందించడం ప్రజల బాధ్యతని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. తడి పొడి చెత్తను వేరుగా స్వచ్ఛ ఆటో కు అందించే ప్రక్రియలో భాగంగా "చేయి చేయి కలుపుదాం తడి పొడి చెత్త ను వేరు చేద్దాం స్వచ్ఛ వరంగల్ ను నిర్మిద్దాం" లక్ష్యంతో బుధవారం వరంగల్ పరిధి 42వ డివిజన్ రంగశాయి పేట 38వ డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతాల్లోని పలు కాలనీల్లో క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని స్థానికులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్ లలో ప్రతి గృహం నుండి తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలని, కమిషనర్ తాను నేరుగా ప్రజల వద్దకు వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందని, ఇందుకోసం నగర వ్యాప్తంగా 66 డివిజన్ లలో ప్రతి డివిజన్ కు ముగ్గురు వాలంటీర్స్ చొప్పున ప్రతి స్వచ్ఛ ఆటోకు ఒకరిని నియమించి తడి పొడి చెత్తను వేరు చేసి అందించేలా సూచించడం జరుగుతోందని తెలిపారు. తడి పొడి చెత్త ను కలిపి అందజేయడం వల్ల పర్యావరణానికి ప్రజలకు అనేక అనర్థాలు కలుగుతాయని వాలంటీర్లు ఇట్టి ప్రక్రియ పై పూర్తి స్థాయిలో చైతన్యం కలిగిస్తారని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, టి ఎం సి రమేష్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఆస్కి ప్రతినిధులు డా.రాజ్ మోహన్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ సిటీ డిసెంబర్ 3 ప్రభాతవార్త**



వరంగల్ జిల్లాలోని వెల్ఫేర్ హాస్టల్స్, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీవీబీల్లో) ఏర్పాటు చేసిన ప్రత్యేక కంప్లైంట్ బాక్స్‌లకు అందిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో సంబంధిత శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, హాస్టల్ నిర్వహణలో లోపాలుంటే తక్షణమే సరిదిద్దాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుండి పలు సమస్యలపై ఫిర్యాదుల పెట్టె ద్వారా అందిన ఫిర్యాదులను పరిశీలించారు. విద్యార్థులు అందించిన పిర్యాదులను పరిగణలోకి తీసుకునివాలీబాల్ కోర్టులు, మెడికల్ చెక్ అప్ కోసం మెడికల్ సూపర్వైజర్ ఏర్పాటు చేయాలని సూచించారు. పేరెంట్స్ తో మాట్లాడడానికి టెలిఫోన్ సౌకర్యం కల్పన, భోజనం నాణ్యత, రోజువారీ సరఫరాపై అందిన ఫిర్యాదులు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత విభాగాల అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్స్ వివరాలతో కూడిన నివేదికలను తక్షణమే సమర్పించాలని సంక్షేమ విభాగ అధికారులను ఆదేశించారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ వారీగా హాట్ వాటర్ గీజర్స్, ఉలెన్ బ్లాంకెట్స్ వంటి తగిన వసతులు అందుబాటులో ఉన్నాయా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, తెలంగాణ మోడల్ స్కూల్స్, కేజీవీబీ హాస్టల్స్ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, , జి సి డి ఓ ఫ్లోరెన్స్, ఆర్ సి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ క్రైం డిసెంబర్ 3 ప్రభాతవార్త**



పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ ప్రాంగణాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు గౌరవ మర్యాదలు తీసుకవచ్చే విధంగా అధికారులు, సిబ్బంది వ్యవహ రించాలని, రౌడీ షీటర్ల పట్ల మేతక ధోరణితో వ్యవహరించవద్దని. ఫిర్యాదులు వచ్చిన తక్షణమే స్పందించాలన్నారు. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని సీపీ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివర సీపీ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. సెంట్రల్ జోన్ డిసిపి కవిత, ఏ. ఎస్పీ శుభం ప్రకాష్, ఇన్స్ స్పెక్టర్ రమేష్ తో పాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గీసుగొండలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండవ విడత నామినేషన్ల పూర్తి వివరాలు

**గీసుగొండ నవంబర్ 2 ప్రభాతవార్త.**

గీసుకొండ మండలంలో 21 గ్రామపంచాయతీలకు 188 వార్డు లకు రెండవ విడత నామినేషన్ల పర్వం నవంబర్ 30 ఆదివారం మొదలయ్యింది. మొదటిరోజు నామినేషన్లు నామమాత్రంగానే వచ్చాయి. సర్పంచికి 7 గురు, 188 వార్డులకు 3 గురు నామినేషన్లు వేశారు. రెండవ రోజు సోమవారము డిసెంబర్ 1 న సర్పంచ్ స్థానానికి 54 మంది, 188 వార్డులకు గాను 113 మంది నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నిన్న సాయంత్రము 8 గంటల వరకు సమాచార వివరాల ప్రకారం కొన్ని గ్రామాలలో నామినేషన్ల పర్వం పూర్తికానందున నామినేషన్ వేసిన అభ్యర్థుల పూర్తి వివరాలు అందని విషయంతెలిసినదే. పూర్తి వివరణ కోరగా గీసుకొండ మండలంలో 21 గ్రామపంచాయతీలకు సర్పంచులుగా మొత్తము 176 మంది, 188 వార్డులకు గాను మొత్తము 598 మంది వార్డు మెంబర్లుగా నామినేషన్ వేశారని గీసుకొండ మండల అధికారులు తెలిపారు.

## ఇందిరమ్మ పాలనను ఆశీర్వదించండి

**పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి**

**గీసుగొండ డిసెంబర్ 3 ప్రభాతవార్త**



గీసుగొండ మండలంలోని ఊకలు క్రాస్ వద్ద గల "ఎస్.ఎస్ గార్డెన్" నందు సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాకు స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు కాక పార్టీ ముఖ్య నాయకులతోఖి ఖిపరకాల ఎమ్మెల్యేఖి పంచాయితీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులను, మద్దతుదారులను గెలిపించాలని ఆయా గ్రామాల్లోని ముఖ్య నాయకులు దీనిని ఒక "సవాలుగా తీసుకొని"109 సర్పంచులను కాంగ్రెస్ కండువాలతో తన వద్దకు తీసుకురావాలి అన్నారు. గెలిచి వచ్చిన వారి గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు. ఈ విధంగా మొత్తానికి మొత్తం గెలిపించుకోవడానికి "మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే" ఆయుధంగా మలుచుకోవాలన్నారు. ఈ విధంగా సర్పంచ్ ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు మహిళలకు ఉచిత బస్సు, 500 కే గ్యాస్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, రెండు లక్షల రుణమాఫీ, వరికి 500 రూపాయల బోనస్, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు ఈ విధంగా కాంగ్రెస్ చేపట్టిన అనేక పథకాల గురించి ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలన్నారు. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఖిసొంత పార్టీ వారే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త యొక్క ఓటమికి ప్రయత్నిస్తే ఖిసహించేది లేదు అన్నారు. వారు ఎంతటి వారైనా క్షమించమన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ సీట్లు గెలుచుకుంటుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీలోనే మమేకమై ఉన్నారు అని అన్నారు. పరకాల నియోజకవర్గం లో 109 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలి అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

## ఎగ్ కార్ట్ ను ప్రారంభిస్తున్న ఎర్రబెల్లి వినీత్ రావు

**వరంగల్ సిటి డిసెంబర్3 ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేట ప్రాంతంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు సహకారం తో దుర్గ టిఫిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఎగ్ కార్ట్ ను బుధవారం ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిఫిన్ సెంటర్ నిర్వాహకులు చాపల నాగరాజు కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి వినీత్ రావు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎగ్ కార్ట్ నిర్వాహకులు చాపల నాగరాజు కుటుంబ సభ్యులు వినీత్ రావుకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు బక్కి రంజిత్, తాళ్లపెల్లి అర్జున్, గండ్రతి కుమార్, శ్రీ రామోజు మోహన చారి, ఆరె కార్తీక్, దుడే పరమేష్, దుబ్యాల అశోక్, బోయిని రాజు, ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్, ఆవునూరి రంజిత్, ఇటికాల మధు, సుదీర్, ఇంద్రసేనా, సాయి, నిహిల్, విదుర్, పండు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ ఛారిట్రబుల్ ట్రస్ట్ సేవలు హర్షనీయం

**కాజిపేట్ ఏ.సి.పి. ప్రశాంత్ రెడ్డి**

**వరంగల్ క్రైం డిసెంబర్ 3 ప్రభాతవార్త**



భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ట్రస్టు హైదాబాద్ వారు పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని వారికి ఉపకార వేతనాలను అందించటం హర్షణియమనీ కాజిపేట్ ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో బివిపి ఓరుగల్లు శాఖ ఆధ్వర్యాన భారత్ వికాస్ పరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో పేద తల్లితండ్రులు కోల్పోయిన విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, పెద విద్యార్థులు ఒకలక్ష్యాన్ని నిర్దేశించుకొని, తల్లిదండ్రులు గర్వపడేలా తమ లక్ష్యసాధనకు కృషి చేయా లన్నారు. మార్పు అనేది ఒక్క వ్యక్తి పూనుకొంటేనే సాధ్యపడుతుందని, గాంధీ అబ్దుల్ కలాం ఆజాద్ ల జీవితాలే దానికి నిదర్శనమనీ, విద్యార్థులు స్వామి వివేకానందుని స్ఫూర్తితో తమవ్యక్తిత్వ నిర్మాణం చేసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు

## ప్రచారంలో దూసుకపోతున్న సర్పంచ్ అభ్యర్థి ప్రియాంక కరుణాకర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జనగామ మండలం పసరమడ్ల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి మొదలైన తరుణంలో ఎస్సీ మహిళా అభ్యర్థి ప్రియాంక ప్రచారంలో దుమ్ము రేపుతోంది. బీకాంపూర్తి చేసి ప్రస్తుతం ఉన్నత విద్యను కొనసాగిస్తున్న ప్రియాంక తన విధానం, సాఫ్ట్ స్పోకెన్ నేచర్, గ్రామాభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. గ్రామంలో ప్రతీవీధి తిరిగిన ప్రియాంకకు మహిళలు, యువత, వృద్ధులు భారీస్వాగతం పలుకుతు న్నారు. గ్రామ సమస్యలు తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, యువతకు ఉపాధి, మహిళా సురక్షత ప్రతీఅంశంపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావడం ప్రజల్లో మంచి నమ్మకాన్ని కలిగిస్తోంది. గ్రామం మారాలంటే నాయకత్వం మారాలి.. సేవ కోసం వస్తున్నాను" అంటూ ప్రియాంక చెప్పిన మాటలు గ్రామస్తుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఎన్నికల ప్రచారం మొదలైన కేవలం కొన్ని రోజుల్లోనే ప్రియాంక గ్రామ రాజకీయాల్లో గేమ్ ఛేంజర్‌గా మారిింది అన్న అభిప్రాయం స్థానికుల్లో వినిపిస్తోంది.పసరమడ్లలో ఈసారి ఎన్నికలు చాలా ఆసక్తికరంగా మారనున్నాయి. ఎందుకంటే ప్రచారంలో ప్రియాంక దూసుకుపోతుంది.



## డీసీసీ అధ్యక్ష పదవి నియామకపత్రం అందుకున్న లకావత్ ధన్వంతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా జనగామ జిల్లా నూతన డిసిసి అధ్యక్షురాలుగా లకావత్ ధన్వంతి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందాలని, ఓట్‌చోరీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జిల్లాలో పార్టీ బలోపేతం చేయుటకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి కార్యకర్తలకు సమన్వయం చేయాలని, అదేవిధంగా జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నూతన అధ్యక్షురాలు ధన్వంతికి కాంగ్రెస్ అధిష్టానం సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధన్వంతి లకావత్ పార్టీ అధ్యక్షులు, పార్టీ ఇంచార్జి లకు కృతజ్ఞతలు తెలియచేశారు.



## రఘునాథపల్లిలో ఐదు జీపీలు ఏకగ్రీవం..

*రఘునాథపల్లి, డిసెంబరు 3 (ప్రభాతవార్త) :*



రఘునాథపల్లి మండలంలోని ఐదు గ్రామాల్లో సర్పంచుల స్థానాలకు ఒక్కో నామినేషన్ దాఖలు కాగా, వారి నామినేషన్లు చెల్లుబాటు కావడంతో ఏకగ్రీవంగా వారి ఎన్నిక లాంఛనప్రాయమైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో రామన్నగూడెం సర్పంచ్ అభ్యర్థిగా వాకిటి అలివేలు, వెల్ది గ్రామసర్పంచ్ అభ్యర్థిగా సింగిరెడ్డి సునీత, సోమయ్య కుంట తండా సర్పంచ్ అభ్యర్థిగా కేతావత్ ఈర్యనాయక్, అయ్యవారిగూడెం సర్పంచ్ అభ్యర్థిగా పార్నంది సునీత, పడమటిగూడెం సర్పంచ్ అభ్యర్థిగా ఉడుముల బాలశౌరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గ్రామపాలన అధికారుల సంఘం ఎన్నిక

### - జిల్లా అధ్యక్షులుగా జగ్గం కృష్ణ

*జనగామ టౌన్, డిసెంబరు 3 (ప్రభాతవార్త) :*
తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు కె.రామకృష్ణ సూచనలు, రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ ఆదేశాలమేరకు బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో నిర్వహించిన సంఘం సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి మోటం కమలాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరి గూగులోతు మాన్‌సింగ్, మహిళా విభాగం బాధ్యులు సువార్త పర్యవేక్షణలో తెలంగాణ గ్రామపాలనా ఆఫీసర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జగ్గం కృష్ణ, కార్యదర్శిగా బురక వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా కె.విజయ్ కుమార్,సంయుక్త కార్యదర్శులుగా కె.సూర్య ప్రకాష్, బి.అనూష, కోశాధికారిగా ఎలిశాల రాము, సాంస్కృతిక కార్యదర్శిగా వనలేశ్వర్,కార్యవర్గ సభ్యులుగా రాఘవ రెడ్డి, స్వప్న, సత్యనారాయణ, నజీర్, నాను రాజు, ఎం.శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రామ పరిపాలన వ్యవస్థ ద్వారా ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం విషయంలో నిబద్ధత కలిగి పనిచేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు తీసుకొచ్చేవిధంగా విధులపట్ల నిబద్ధత కలిగి సేవా భావంతో పునరంకితం కావాలని జీపీఓ లను కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల బాధ్యులు, నాయకులు, రాష్ట్రసంఘం బాధ్యులు పాల్గొన్నారు.








## అభివృద్ధి పనుల నాణ్యతపై ఎలాంటి రాజీలేకుండా చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, డిసెంబరు 3 (ప్రభాతవార్త) :*
జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మకుంట, మినీస్టేడియంలో జరుగుతున్న అభివద్ధి పనుల విషయంలో నాణ్యతపై ఎలాంటి రాజీలేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



ఆదేశించారు. బుధవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న బతుకమ్మకుంట, మినీ స్టేడియం అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు.అభివృద్ధి నివేదికలు, పనుల పురోగతి, నాణ్యత, డిజైన్ అమలు, భద్రతా చర్యలు, పూర్తి చేయాల్సిన మిగిలిన పనులపై ఆయన సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఉపయోగకరంగా, మెరుగైన సదుపాయాలతో ఈ రెండు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ స్టేడియం యువతకు క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహకరంగా, ఆరోగ్యకర వాతావరణం కల్పించేలా ఉండాలని, పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి ఈఈ, డీఈ అండ్ ఎఈ మున్సిపల్, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సరైన శిక్షణ ఉంటే గొప్పస్థాయికి చేరవచ్చు

### - సీనియర్ సివిల్ జడ్జి ఈ.సుచరిత

*జనగామ టౌన్, డిసెంబరు 3 (ప్రభాతవార్త) :*
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్లో న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్‌పర్సన్ బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఈ.సుచరిత ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. 1992 నుండి ప్రతి సంవత్సరం డిసెంబరు మూడవ తారీఖు నాడు ఐక్యరాజ్యసమితి రూపొందించిన ఈ ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించటం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత మాట్లాడుతూ మీ శరీరలోపాల గురించి ఆలోచించవద్దని, ఏదైతే మనం చేయగలమో దానిమీదనే శ్రద్ధ, శక్తిని ఉపయోగించి గొప్ప వారిగా మారవచ్చునని అన్నారు. దివ్యాంగులకు సరియైన శిక్షణ ఉంటే గొప్పస్థాయికి చేరుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వం నుండి ఎన్నో పథకాలు ఉన్నాయని, అవి ఉపయోగించుకోవాలన్నారు. న్యాయపరంగా న్యాయస్థానాలు మీకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. దివ్యాంగులతో పాటు వచ్చిన తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి.శశి, ఎంఈఓ, హెడ్మాస్టర్ శంకర్‌రెడ్డి, మానసిక డాక్టర్ లిఖిత, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం రవీంద్ర, భరోసా సెంటర్ దయామణి, అడ్వకేట్ ఎస్.రాములు హెడ్మాస్టర్ వి.శోభారాణి పాల్గొన్నారు.





# ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి సభ నిర్వహణ

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట,డిసెంబర్ 3,ప్రభాతవార్త



నర్సంపేటలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉన్నదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు.బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలకు గతంలోనే అప్పటి హెల్త్ మినిస్టర్ హరీష్ రావు శంకుస్థాపన చేశారని మిగతా పనులకు ఎలాంటి అనుమతులు కనబడడం లేదన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో క్షేత్రస్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు రాష్ట్ర ఉన్నతాధికారులు ఎవరు కూడా పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ నిబంధనలు పెట్టిందన్నారు.ఎన్నికల కమిషన్ సభకు గ్రామపంచాయతీ ఎన్నికల జాబితాలో ఉండబడిన ఓటర్లు ఎవరు కూడా సభకు హాజరు కాకూడదనే నిబంధన ఉందన్నారు . నామినేషన్ వేసిన సర్పంచ్,వార్డు అభ్యర్థులు కూడాఈ సభకు వెళ్లడానికి వీలులేదని ఒకవేళ వెళితే అనర్హులుగా పరిగణించబడే అవకాశం ఉందని ఎన్నికల కమిషన్ నిబంధ ఉందన్నారు. రెండు సంవత్సరాల నుంచి నియోజకవర్గ అభివృద్ధి ఏమాత్రం ముందుకు పోలేదు అన్నారు గతంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో చేయబోతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వడం లేదన్నారు.ఈ సభ గూర్చి జిల్లా కలెక్టర్, మెడికల్ డిపార్ట్మెంట్ తో పాటు ఇతర శాఖ అధికారులకు పర్యవేక్షించే అధికారుల వద్ద సరైన సమాధానం లేదన్నారు.నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడానికి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అవకాశం కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి కి సమస్యలపై సమాచారం అందించే దిశగా జిల్లా పోలీస్ అధికారి సన్ ప్రీత్ సింగ్ కు అవకాశం కల్పించాలన్నారు. ఈ సభ కేవలం సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసమే అని అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారు నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ మాజీ వైస్ చైర్మన్ మునగాల వెంకట్ రెడ్డి డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గోన యువరాజు ,శ్రీధర్ రెడ్డి, మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# తొలి రోజు ఏడు నామినేషన్ దాఖలు

చెన్నారావుపేట,డిసెంబర్ 3,ప్రభాతవార్త

మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో తొలి రోజు ఏడు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో వెంకట శివానంద్ తెలిపారు.మూడో విడత జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈనెల మూడు నుండి ఐదు వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ఇందులో భాగంగా ఎల్లాయిగూడెంలో సర్పంచ్ స్థానానికి ఒకటి అలాగే జోజిపేట నారాయణ తండా పత్తి నాయక్ తండ కందిగడ్డ తండా తోపనగడ్డ తండా జల్లి లింగగిరి గ్రామాల్లో ఒకటి చొప్పున మొత్తం ఏడు నామినేషన్లు నామినేషన్ వచ్చాయన్నారు.అలాగే చెన్నారావుపేట చెరువు కొమ్ము తండా గ్రామాల్లో ఒక్కొక్కటి చొప్పున వాడు స్థానాలకు నామినేషన్లు వచ్చాయన్నారు.కాగా నామినేషన్ల దాఖలకు రెండు రోజులే గడువు ఉండడంతో గురువారం ఎక్కువగా దాఖలు అయ్యే అవకాశం ఉందన్నారు.

# జిల్లా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

## -బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త



నర్సంపేట ప్రభుత్వ జిల్లా హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత ఆరు నెలల నుండి రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి,మెడికల్ కాలేజ్,ప్రసూతి హాస్పిటల్ లో శానిటేషన్,పేషంట్ కేర్,సెక్యూరిటీ, సూపర్వైజర్స్ విభాగాలలో సుమారు 40 మంది కార్మికులు కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని వీరికి గత ఆరు నెలల నుండి వేతనాలు లేవని నెల అంతా పనిచేసి నెల గడవగానే జీతం లేకుంటే వారి కుటుంబాలు ఇలా జీవనం కొనసాగుతాయో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. పెండింగ్ వేతనాలపై గతంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ దృష్టికి,కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వ నుండి డబ్బులు రావాల్సి ఉంది రాలేదు మేము ఏం చేయాలని సమాధానం చెబుతున్నారు తప్ప సమస్యను పట్టించుకోని పరిష్కారం చేసే నాధుడే కరువయ్యారని వాపోయారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పి ఆరు నెలలు గడిచిన జీతాలు రావడంలేదని ప్రశ్నించారు.జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వేతనాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో దఫలవారీగా పోరాటం చేస్తామని అయినా స్పందించకపోతే నిరవధిక సమ్మె కూడా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్,కార్యదర్శి సుమన్ ఉపాధ్యక్షులు వంశీకృష్ణ,కోశాధికారి కే.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దుగ్గొండి,డిసెంబర్3,ప్రభాతవార్త

దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామానికి చెందిన పెరాల భగవత్ (30) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందారు.గిర్నిబావి గ్రామానికి చెందిన పెరాల మల్లయ్య,రమ దంపతుల కుమారుడు భగవత్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ రైల్వే జక్షన్లో ఉద్యోగిగా పని చేస్తున్నాడు అన్నారు.ఉద్యోగ నిర్వహణలో డోర్నకల్ మహబూబాబాద్ సమీపంలోని జమాండ్లపల్లి గ్రామం వద్ద భారీ వాహనాన్ని ఢీకొనడంతో మృతొ చెందారు.మృతుడు భగవత్ రైల్వే శాఖలో జెఏఈగా పని చేస్తూ స్వగ్రామమైన గిర్నిబావికి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.మృతుడు భగవత్ మృతితో కుటుంబసభ్యులు దు:ఖ సాగరంలో మునిగారు.

# క్యాల్షియమ్ లోపం వల్లే ఎముకల దృఢత్వం తగ్గుతుంది

## -డాక్టర్ లెక్కల విద్యా సాగర్ రెడ్డి

నర్సంపేట,డిసెంబర్ 3,ప్రభాతవార్త




కాల్షియం లోపం వల్లే ఎముకల ధ్రులత్వం తగ్గుతుందని డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి అన్నారు.జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ హాస్పిటల్లో దివ్యాంగులకు ఎముకలకు సంబంధించిన బోన్ మారో టెస్ట్ ఉచితంగా నిర్వహించి మందులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎముకలు దృఢత్వం కోసం కల్తీ లేని పాలు,పండ్లు,గుడ్లు,చేపలు నువ్వులు,వంటి వాటివి ఎక్కువ మొత్తంలో తీసుకోవాలని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి కాలుష్యంకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ సింధు,బిఎండి టెక్నీషియన్ సాయినాథ్,గ్రీన్ స్టార్ హాస్పిటల్ డైరెక్టర్స్ ఏ.రవి,బి.నాగిరెడ్డి,ఎన్.శ్రీను,జి.యువరాజు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో అయ్యప్ప భక్తుల పడిపూజ

చెన్నారావుపేట,డిసెంబర్ 3,ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలోని వడ్లకొండ గ్రామంలో రాజుకుమార్–సరిత దంపతుల స్వగృహంలో అయ్యప్ప స్వామి భక్తులు బుధవారం పడిపూజ కార్యక్రమం భావంతో ఘనంగా జరగింది. గురుస్వామి భద్రు నేతృత్వంలో సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి ప్రాంతం నలుమూలల నుంచి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.మకర జ్యోతి దర్శన ప్రయాణానికి సిద్ధమవుతున్న అయ్యప్ప స్వాములంతా ప్రార్థనలు చేసి భజన–పూజా కార్యక్రమాలలో పాల్గొంటూ చెన్నారావుపేట మండలాన్ని ఆధ్యాత్మిక వాతావరణంగా మార్చుతున్నారు. గురుస్వామి గుడిశాల సురేందర్,ఆకుల మనోహర్, లక్క కుమార స్వామి పాల్గొన్నారు.



# చిన్న పిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి,డిసెంబర్ 3,ప్రభాతవార్త



పుట్టిన పసిపాపకు టీకాలు వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు.మండంలోని తిమ్మంపేట,మల్లంపల్లి పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసి పాపలకు టీకాలు వేయిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఈ వాక్సిన్ పిల్లలకు వేయించడం వల్ల ధనుర్వాతం,పోలీయో,నిమోనియా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు.జన్మించిన పాపకు మురుపాలు తాగించాలన్నారు.సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు.గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.ఆశా కార్యకర్తలు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్కుమార్, పృధ్వీరాజ్, ఏఎన్ఎంలు బుజ్జమ్మ,కోమల,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్లో చేరిక

చెన్నరావుపేట,డిసెంబర్3,ప్రభాతవార్త

మండలంలోని అక్కల్చెడ గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు సీనియర్ నాయకులు భూక్య రవి బుధవారం కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ లో చేరారు.ఇతనికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్య వెంకన్న,మాజీ ఎంపీపీ, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్,భూక్య కిషన్ నాయక్,ఒంటరి రాములు,బాదావత్ వీరు, ముత్యం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ హనుమాన్ వ్రతం

**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో**

**అన్నప్రసాద వితరణ కార్యక్రమం**

భూపాలపల్లి టౌన్ , డిసెంబర్ 03, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో మార్గశిర మాస త్రయోదశి సందర్భంగా బుధవారం శ్రీకృష్ణ మందిర్ భక్తులచే శ్రీ హనుమద్ వ్రతము ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమం ఉదయం 7 గంటలకు ఆలయం ప్రదక్షి ణలతో ప్రారంభించి శ్రీ ఆంజనేయ స్వామి వారి మూలవిరాట్ కు, పరివార దేవతలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆ తర్వాత శ్రీమద్భగవద్గీతలోని శ్లోకాలతో హవన యజ్ఞ కార్యక్రమం, హనుమత్ వ్రతము భక్తుల ఆనంద ఉత్సవాల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు దేవాలయ కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నాగపురి సమ్మన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ చల్ల రేణుక, చీకటి స్వప్న, ఐలి శారద, బాలాజి, రచ్చ రాజు, మేనం ప్రవీణ్, కోటి, భరత్ కుమార్, సంతోష్, పవన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త



టీఎన్జీవోస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వైద్య ఆరోగ్య శాఖ, షెడ్యూల్ కులాల శాఖ, వ్యవసాయశాఖ, అటవీశాఖ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మాట్లాడుతూ 80 సంవత్సరాల చరిత్ర కలిగిన టీఎన్జీవోస్‌లో సభ్యత్వం తీసుకోవటం అదృష్టంగా భావిస్తున్నామని, భవిష్యత్‌లో పెన్షనర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగుల పెండింగ్ బిల్లు, పిఆర్‌సి, డీఏలు, ఆరోగ్యకార్డులు, వివిధ సమస్యలపై పోరాడి సాధించటం కేవలం టీఎన్జీవోస్ వలన సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి, జిల్లా కార్యదర్శి దశరథరామారావు, అసోసియేట్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు షఫీ సర్వార్, జాయింట్ సెక్రటరి సలీంరాజీ, ఆఫీస్ సెక్రటరీ రాజకుమార్, పరమేష్, దినేష్, కృష్ణ, దేవేందర్, కిరణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదరించాలి : ఎంఈఓ రఘుపతి.

చిట్యాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త:



దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించి, వారికి ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ఎంఈఓ రఘుపతి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఐ ఈ ఆర్ పి సంద మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ హాజరై మాట్లాడారు. దివ్యాంగుల పట్ల ప్రేమ అనురాగం, ప్రోత్సాహం అందించాలని కోరారు. విద్యార్థులు అవయ వ లోపాన్ని మరిచి, స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలని తెలిపారు. ఉన్నత, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బొమ్మ రాజమౌళి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారి సదయ్య, స్పెషల్ కేర్ టీకర్ కళావతి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చేరిక

చిట్యాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త:



మండలంలోని భావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎర్రబెల్లి రాజేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాజేశ్వర రావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కామెడి రత్నాకర్ రెడ్డి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎస్ టి సెల్ మండలాధ్యక్షుడు భూక్య నందరాజు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల తో సంబంధమైన ఫిర్యాదులకు అందుబాటులో ఎన్నికల పరిశీలకులు..

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:



రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల పరిశీలకను నియమించిన సాధారణ పరిశీలకులు ఫణిందర్ రెడ్డి చిల్పూర్ కేటీపీపి జెన్కో విశ్రాంతిభవనంలో ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎన్నికలతో సంబంధమైన సమాచారం, ఫిర్యాదులు, ఇదేరా ఎన్నికల నిబంధనలకు సంబంధించి అంశాలపై ప్రజలు నిర్దేశిత సమయంలో నేరుగా వచ్చి తమ దరఖాస్తులను పరిశీలకులకు అందజేయాలని ఆయన సూచించారు అన్ని ఫిర్యాదులు సూచనలు సమాచారం నిర్దేశిత సమయాల్లో స్వీకరించబడతాయని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణిందర్ రెడ్డి తెలిపారు.

## చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలలో నలుగురి సర్పంచ్ ల ఏకగ్రీవం

**నలుగురు కాంగ్రెస్ వారే.**

చిట్యాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త:






చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలలో ఇద్దరి చొప్పున సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ఎంపీడీవోలు తెలిపారు. చిట్యాల మండలం పాసిగడ్డ తండా లో లావుడ్య రమేష్, చైన్ పాక గ్రామంలో మాంత మనోహర్ లు ఏకగ్రీవంగా ఎంపీడీవో తెలిపారు. మొగుళ్లపల్లి మండలం గుడి పహాడ్ లో కుమ్మరి సాంబయ్య, బద్దం పల్లిలో బద్దం రామ్ రెడ్డి లు సర్పంచులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. అయితే రెండు మండలాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నలుగురు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కి చెందినవారుగా పార్టీ వర్గాలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త



టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామ వాస్తవ్యులు, మాజీ సర్పంచ్ సోరుపాక కవిత సదానందం, గణపురం మండలం సీతారాంపురం గ్రామ వాస్తవ్యులు, మండల మైనారిటీ నాయకులు సయ్యద్ జాఫర్ కాంగ్రెస్ పార్టీ వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, స్నేహలత నరేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవీందర్, పిఏసిఎస్ డైరెక్టర్ దొడ్డ కోటి,సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి,పెరిక నర్సింగ రావు మరియు సీతారాంపురం గ్రామ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, తోట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజున సర్పంచ్ గా 34 నామినేషన్ దాఖలు

కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని కాటారం మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ పర్వం బుధవారం ప్రారంభమైంది. సర్పంచ్ అభ్యర్థులుగా దామరకుంట 2, గుండ్రాత్ పల్లి 2, ధర్మసాగర్ 1, విలాసాగర్ 1, గుమ్మలపల్లి 3, ఆదివారం పేట 1, జాదరావుపేట 2, కాటారం 1, చిదినపల్లి 2, నస్తూర్ పల్లి 3, ప్రతాపగిరి 1, చింతకాని 1, ఇబ్రహీంపల్లి 1, బయ్యారం 5, కొత్తపల్లి 2, మేడిపల్లి 3, అంకుషాపూర్ 1, మొత్తం కలిపి సర్పంచ్ నామినేషన్ల దాఖలు 34 వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అదేవిధంగా 68 వార్డు సభ్యుల నామినేషన్ దాఖలు అయినట్లు వెల్లడించారు.

## సాయిబాబా ఆలయంలో ఎంఎల్ఏ పూజలు

భూపాలపల్లి, డిసెంబర్03, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలోని శ్రీ షిర్డి సాయిబాబా ఆలయంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వేడుకలను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమంకు ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు శాలువా కప్పి సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఆదినారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంఎల్ఏ

భూపాలపల్లి, డిసెంబర్03, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మొగిలిశెట్టి ఆదినారాయణ విగ్రహంను బుధవారం ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆదినారాయణ 20 ఏళ్ల సుదీర్ఘకాలం పాటు పంబాపూర్ గ్రామ సర్పంచ్‌గా ప్రజా సేవ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు.



# ఖద్దరు చొక్కా వెనుక.. కన్నీటి గాధ..!

**-రాజకీయాల మోజులో జీవితాలు అతలాకుతలం**

**-సర్పంచ్ పదవి ఒక అప్పుల ఊబి..!**

బయ్యారం,డిసెంబర్3,ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకమైనవి. సర్పంచ్ పదవి కేవలం అధికార పదవి కాదని మొత్తం గ్రామాన్ని నడిపించే బాధ్యత అన్నారు. గెలవడం ఒక్కటే లక్ష్యమైతే తర్వాత ఎదురయ్యే ఒత్తిడిలు, కష్టాలు భరించడం కష్టమని మాజీలు బహిరంగంగానే చెబుతున్నారు. అభివృద్ధి చేసి.. అప్పుల ఊబిలో చిక్కి గతంలో ఎన్నో గ్రామాల్లో సర్పంచ్‌లు తమ సొంత డబ్బులతో పెట్టుబడి పెట్టి రోడ్లు వేసి, లైట్లు పెట్టించాక బిల్లులు రాక అప్పులు పెరుకపోయి ఇబ్బందులు పడిన సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయి. ఒక్కో సర్పంచ్ సుమారు 15నుండి20లక్షల వరకు సొంతంగా ఖర్చుచేసిన దాఖలాలు ఉన్నాయి. కొన్నిచోట్ల అప్పులబారం భరించలేక ఆత్మహత్యకు దిగిన ఘటనలు కూడా నమోదైయ్యాయి. ఈ పరిణామాలు సర్పంచ్ బాధ్యతల భారాన్ని, ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న జాప్యాన్ని అద్ధం పడుతున్నాయి.

**-అభ్యర్థులు ఓటుకు నోటు ఇవ్వడం మానుకోండి..**




సర్పంచ్ అభ్యర్థులు గెలవడం కోసం ఓటర్లకు డబ్బులు, మద్యం, కానుకలు పంచే అలవాటుకు రాజకీయ నాయకులే బీజం వేశారు. దీంతో నిజాయితీ, విలువలు ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో నిలబడలేకపోతున్నారు. సర్పంచ్ బరిలో నిలిచే ప్రతి ఒక్కరు ఈ విషయం నుండి బయటపడాలని, అభ్యర్థులు బహిరంగంగా నేను డబ్బులు పంచను.. ఓట్లు కొనను స్వచ్ఛందంగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామి ఇవ్వాలి. ప్రజల అభిమానాన్ని గెల్చుకొని అందరిని సమానత్వంతో చూస్తానని అందుబాటులో ఉంటానని భరోసా ఇవ్వాలి. ప్రస్తుత ఎన్నికల్లో ఈ మార్పు రావాల్సిన ఆవశ్యకత ఉంది.

**-ఓటు అమ్ముకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతారు..**

ఓటర్లు కూడా ఈ ఎన్నికల్లో తమ ఓటుహక్కు విలువను గుర్తించాలి. నోటుకు, మందుబాటిళ్లుకు, బిర్యానీలకు మీ ఓట్లను అమ్ముకుంటే ప్రశ్నించే హక్కును మీరే కోల్పోతారని ప్రజలు గ్రహించాలి. డబ్బులు తీసుకోకుండా ఓటు వేస్తే గ్రామాల్లో ఏదైనా సమస్య వస్తే ఈ సమస్యను ఎందుకు పరిష్కారం చేస్తలేవని గట్టిగా నిలదీసే హక్కు ప్రజలకు ఉంటుంది. ప్రజలు డబ్బులు తీసుకోము అని ప్రతిజ్ఞ పూని మంచి వ్యక్తులను ఎన్నుకుంటేనే గ్రామంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు.

**-పదవి ఒకరిది.. పెత్తనం మరోకరిది:**

ఎన్ని చట్టాలు వచ్చినా గ్రామాల్లో ఇంకా పెత్తందారి కులాలదే రాజ్యం. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారు సర్పంచ్ అయితే తెర వెనుక నుండి పెత్తందారులు నడిపిస్తున్నారు. ఇక మహిళలు సర్పంచ్‌లు అయితే వారి భర్తలే అధికారం చలాయిస్తున్నారు. నామమాత్రపు సర్పంచుల్లో గ్రామ స్వరాజ్యం కల ఎలా సాకారమవుతుంది. 2025సర్పంచ్ ఎన్నికలు మార్పుకు నాంది కావాలి. ఈ సారి గ్రామాల్లోని యువతీ,యువకులు, మహిళలందరూ ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉంది. మన అభ్యర్థి విలువలు ఉన్నవాడా, చదువుకున్నాడా.., అభివృద్ధి చేసే సామర్థ్యం ఉందా అనే ప్రశ్నలు వేసుకోవాలని, సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని, గ్రామాల్లో మంచి నాయకులు ఎదిగితేనే జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి నాయకులు వస్తారని ఈ ఎన్నికలు మార్పుకు నాంది. పలకాలి.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## తెలంగాణ అమరునికి ఘన నివాళి

బయ్యారం,డిసెంబర్3,ప్రభాతవార్త:



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కంబాల లెనిన్ నివాళులు అర్పించినట్లు తెలిపారు. అగ్నికి ఆహుతి అవుతూ జై తెలంగాణ అంటూ దిక్కులు పిక్కటిల్లెలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతాచారి అని అన్నారు. కేసీఆర్ అరెస్టను, ఉద్యమకారులపై ప్రభుత్వ అణిచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు.

## దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తిప్రధాతలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రధాతలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక గిరిజన భవన్‌లో జిల్లా సంక్షేమ అధికారి సభిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేడుకల్లో జెసి పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు జీవన విధానాన్ని మెరుగుపరిచే విధంగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికార వర్గం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. దివ్యాంగులతో ఆత్మీయంగా మెలుగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందని సూచించారు. జిల్లాకేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు, సూపర్‌వైజర్‌లు, సంఘాల నాయకులు, సభ్యులు, సిబ్బంది రాజు, హరీస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యాశాఖ అధికారిని కలసిన రేవా జిల్లాశాఖ

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్3,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వి.రాజేశ్వరరావును బుధవారం విశ్రాంత ఉపాధ్యాయుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేవా జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ ఈ యెడాది 66మంది స్కూల్ అసిస్టెంట్లు, ఎస్.జి.టిలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ చెందుతున్నారని వారందరికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా విద్యాశాఖ పరిధిలో ఉన్న పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్‌నాయక్, సోమ గోవర్ధన్, మురలిధరస్వామి, రమేష్‌బాబు, నిరంజన్‌రెడ్డి, బాణాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొని వ్యక్తి మృతి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్3,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండలంలో జమాండ్లపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాధంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం జమాండ్లపల్లి శివారులో లారీని వెనుకనుండి ద్విచక్ర వాహనదారుడు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు రైల్వే ఉద్యోగి జెఈఈగా పనిచేస్తున్న భగవత్‌గా గుర్తించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**-జిల్లా ఎస్పి శబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు. బుధవారం జిల్లాలో కంబాలపల్లి, కురవిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కీలకచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల స్థితి, కవరేజ్ ఏరియా తదితర విషయాలను పరిశీలించారు. పనికిరాని సీసీ కెమెరాలను వెంటనే మార్చాలన్నారు. అలాగే గ్రామంలో సెన్సిటివ్, హై సెన్సిటివ్ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యలు సృష్టించే వారు, రౌడీషీట్స్ ఉన్న వ్యక్తులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల సందర్భంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే స్థానిక రౌడీలు, నేర చరిత్రగల వ్యక్తులు, మద్యం, డబ్బు పంపిణీ చేసే అనుమానితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ఆటంకం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను పోలీస్ శాఖ సహించదన్నారు. జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా, న్యాయంగా జరిగేలా పోలీస్‌శాఖ అంకితభావంతో పనిచేస్తుందని ఎస్పి ప్రజలకు హామి ఇచ్చారు.

## హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఖండన

బయ్యారం,డిసెంబర్3,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హిందువులను, హిందు దేవతలను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎప్పుడు ఎంఐఎంకు కొమ్ముకాసే పార్టీ అని, కాంగ్రెస్ ముస్లిం పార్టీ అని సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా అన్నాడన్నారు. కాంగ్రెస్ హిందువుల పట్ల లోతైనా ద్వేవాన్ని కలిగి ఉందని, బిఆర్ఎస్ కూడా పదేపదే హిందు దేవుళ్లను, హిందు సంస్కృతిని కించపరిచిందన్నారు. బీజెపి ఎప్పుడు కూడా ఏ మతాన్ని అవమానించాలనే ఉద్దేశ్యంతో చూడలేదని, ప్రధాని మోడీ ఆధ్వర్యంలో బిజెపి సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే సంకల్పంతో పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాస్తవికతను స్పష్టంగా చూడాలని హిందువులను కోరుతున్నానని తుమ్మల శ్రీనివాస్ అన్నారు.

## సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య**

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్3,ప్రభాతవార్త:



సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య అన్నారు. బుధవారం శనిగపురం జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై దీపిక, బ్లూకోల్ట్ సిబ్బంది సంపత్, బాపూజి, స్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పినిరెడ్డిగూడెంలో స్థానిక ఎన్నికలు ఏకగ్రీవం..?

గార్ల,డిసెంబర్3,ప్రభాతవార్త: మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌తో సహా ఎనిమిది వార్డులను ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నట్లు సమాచారం. సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కేలోత్ వీరన్న ఒక్కరే నామినేషన్ దాఖలు చేయగా, ఇతర పార్టీల నుండి వార్డు సభ్యులుగా ఒక్కొక్కరుగా నామినేషన్‌లు దాఖలు చేశారు. వీరి ఏకగ్రీవ ఎన్నికను అధికారులు ప్రకటించాల్సి ఉంది.

## ప్రభుత్వ సంక్షేమాలే గెలిపిస్తాయి : పులి వెంకన్న

*నెల్లికుదురు,డిసెంబర్ 3,ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్నిటి తలుపు తడుతున్నాయని ప్రభుత్వ సంక్షేమాలే సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తాయని మండల కేంద్రం నెల్లికుదురుకు పులి వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులతో, జాముల తండాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న నాకు సహకారాలు అందించి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు హెచ్ వెంకటేశ్వర్లు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, సన్న బియ్యం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు,రుణమాఫీ, సన్నాలకు క్వింటాకు ఒక్క ఇంటికి రూ.5వందల బోనస్, ఎకరాకి రూ. 12వేలు పంట పెట్టుబడి, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రేషన్ కార్డులు ఇలా కాంగ్రెస్ పార్టీ అధికారం కు వచ్చాక కేవలం రెండు సంవత్సరాల సమయంలోనే అనేక సంక్షేమ పథకాలను పేదలకు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయన్నారు. ఈ క్రమంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్నారన్నారు. ప్రజలకు సంక్షేమ అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అత్యధికంగా ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, గెలిపిస్తారని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్,నెల్లికుదురు గ్రామ పార్టీ నెల్లికురు గ్రామ పార్టీ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య నాయకులు వెన్నం క్రాంతి కుమార్, వరి పెల్లి పూర్ణచందర్, ఆకుల నరసయ్య ఆకుల నరసయ్య,పులి నరసయ్య, బత్తిని మల్లయ్య, సలువు వీరేష్, మాదాసు

## కాంగ్రెస్ జెండా మోసిన నేతలను విస్మరించి క్రొత్తగా వచ్చిన నేతకు టికెట్ కేటాయించడం బాధాకరం

### మాజీ సర్పంచ్ బండారి మల్లప్యార్టీలోనే ఉంటాం...

### ఉష అశోక్ యాదవ్ ను గెలిపించి మా సత్తా చాటుతాం

*నెల్లికుదురు, డిసెంబర్ 03,ప్రభాతావా*

గ్రతం 13 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండామోసీ కష్టకాలంలో పార్టీని కాపాడుకున్నామని, అలాంటి నేతలను కాదని, ఎన్నికల ముందు వచ్చిన నేతకు ఎర్రబెల్లి గూడెం సర్పంచ్ టికెట్ ఎమ్మెల్యే మురళి నాయక్ కేటాయించడం చాలాబాధాకరమని మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి గుండబోయిన అశోక్ యాదవ్ లు ఎమ్మెల్యే తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నేతలు పోనుగోటి కిషన్ రావు, పనికేర ఉపేందర్ లతో కలిసి మాట్లాడుతూ పార్టీ కోసం, ఎంపీ ఎమ్మెల్యేల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశామని మమ్మల్ని విస్మరించి కొత్తగా వచ్చిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం సమంజసమైంది కాదన్నారు. ఎవరో కొందరు నేతల ప్రలోభాలకు లొంగి స్థానిక బలాబలాలను తెలుసుకోకుండా టికెట్ కేటాయించడం పార్టీకే తీరని నష్టమన్నారు. ఏది ఏమైనా పార్టీలోనే ఉండి పార్టీ అభ్యర్థిగా గుండెబోయిన అశోక్ యాదవ్ సతీమణి ఉషాను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని తమ సత్తా చాటుతామన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో నష్టపోక తప్పదు అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సొంటి రెడ్డి అశోక్ రెడ్డి, నేతలు గుండెబోయిన బాలకృష్ణ, వెంకన్న, గొల్లపల్లి సోమయ్య గౌడ్, నార బోయిన మల్లేష్, బూరుగు యాకయ్య గౌడ్, గుండెబోయిన శ్రీశైలం యాదవ్, రాములు యాదవ్, తరాల వెంకన్న, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, చెన్నబోయిన వెంకన్న, సొంటి రెడ్డి మల్లారెడ్డి, గుండెబోయిన యాకయ్య, తో పాటు మరికొంతమంది కార్యకర్తలు ఉన్నారు



## డిజిటల్ అరెస్ట్.. బెదిరింపులు నమ్మవద్దు - సీఐ సత్యనారాయణరెడ్డి

*జనగామ టౌన్, డిసెంబరు 3 ప్రభాతవార్త :*

డిజిటల్ అరెస్టచేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్‌చేసే సైబర్ నేరగాళ్ల మాటలను నమ్మి ఎవరూ మోసపోవద్దని అధికారులు, విద్యార్థులను జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి హెచ్చరించారు. "ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్" అవగాహన కార్యక్రమాన్ని సీపీ ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో



అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఫ్రాడ్ కా ఫుల్ స్టాఫ్ సైబర్ క్రైం అవగాహన కార్యక్రమంలో భాగంగా సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ః చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది విద్యార్థులకు సైబర్‌నేరాలు, మోసాలు, వాటి నివారణపై అవగాహన కల్పించారు. మీ వ్యక్తిగత సమాచారాన్ని ముఖనయంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు ఎవరితో పంచుకోవద్దని, అపరిచిత లింకులు, ఫైల్ అటాచ్‌మెంట్లను క్లిక్ చేయకండని, తెరువ వద్దన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే బెదిరింపులను అసలు నమ్మవద్దన్నారు. డబ్బు బదిలీ చేయమని, నగదు తీసుకరమ్మని చెప్పే ఎలాంటి అభ్యర్థలను పట్టించుకోవద్దని సూచించారు. మీరు ఏదైనా సైబర్ మోసానికి గురయ్యారని అనుమానం వస్తే వెంటనే సైబర్‌క్రైమ్ పోలీసులను లేదా సంబంధిత అధికారులను తప్పనిసరిగా సంప్రదించాలని విజ్ఞప్తిచేశారు.

## సర్పంచ్ నామినేషన్ కోసం కుమారుడికి కూలీ డబ్బులుఇచ్చిన తల్లి

*రఘునాథపల్లి, డిసెంబరు 3 ప్రభాతవార్త :*

యువత రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటారు తప్పితే ఎవరూ తమ పిల్లలను ప్రోత్సహించరు. గొప్ప డాక్టర్, ఇంజనీర్, లాయర్ కావాలని కోరుకుంటారు. కానీ... ఆ తల్లి దండ్రులు మాత్రం అలా కాదు.... జనగామ జిల్లా మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన జ్యోతి శ్రీహరి–విజయ దంపతుల రెండో కుమారుడు కిషోర్‌ని ఎంటెక్ చదివించారు. చదువుకునే సమయంలో తెలంగాణ ఉద్యమం, విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేసిన ప్రోత్సహించారు. ఎంటెక్ డిస్టింక్షన్ లో పాసైన నిత్యం ప్రజల్లో ఉండాలని.. ప్రజా సమస్యలను పరిష్కరించాలలనే తపనతో జర్నలిజాన్ని ఎంచుకున్నారు. ఆ తల్లి దండ్రులు అప్పుడు అడ్డు చెప్పలేదు. ఎనిమిదేళ్లుగా జర్నలిస్ట్ గా రాణిస్తూ.. సామాజిక స్పృహ కలిగిన కిషోర్‌ను నిడిగొండ సర్పంచ్‌గా పోటీ చేయాలని గ్రామంలోని పెద్దలు, యువత కోరడంతో ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీకి సై అన్నారు. తను కూలికి వెళ్ళి సంపాదించిన రెండు వేలను కొడుకు నామినేషన్ ఖర్చులకోసం ఇచ్చింది. సర్పంచ్‌గా విజయం సాధించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆ తల్లి ఆకాంక్షించింది.




# తొర్రూరు వార్త

## సర్పంచుగా ప్రజాసేవయే నా లక్ష్యం

### మా కుటుంబం ప్రజాసేవకే అంకితం

*నెల్లికుదురు,డిసెంబర్ 1,ప్రభాతవార్త*

మా కుటుంబం ప్రజాసేవకే అంకితమని గ్రామాభివృద్ధి, సంక్షేమం ప్రజాసేవ లక్ష యంగా మండలంలోని ఎర్రబెల్లిగూడెంలో జనరల్ మహిళా స్థానం కేటాయింపు జరిగినందున, నిలబడి ప్రజా మద్దతు ఆశీర్వాదంతో గెలుపొంది సర్పంచ్ గా ప్రజాసేవ చేయడానికి సిద్ధపడ్డట్లు బిఆర్ఎస్ పార్టీ తరుపున మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో సుర్పంచ్ అభ్యర్దిగా పోటీ చేసిన బత్తిని కృష్ణవేణిఅనిల్ గౌడ్ తెలిపారు. బుధవారం ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఖిప్రభాతవార్తఖి తో మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి నిబద్ధత కల నాయకునిగా, కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కోసం గ్రామంలో పార్టీ బలోపేతం కోసం



అహర్నిశలు కృషి చేస్తూ, క్రీస్తు శేషులు డాక్టర్ నెమరుగమ్మల సుధాకర్ రావు నాయకత్వాన నా భర్త అనిల్ గౌడ్ నమ్మిన బంటుగా టిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తున్న క్రమంలో నాడు 2019లో ఇదే గ్రామం ఎర్రబెల్లిగూడెం గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయినా, తిరిగి అదే సంవత్సరం ఎర్రబెల్లి గూడెం గ్రామ ప్రజల ఆశీస్సులు దీవెనలతో ఎంపీటీసీగా గెలుపొంది బత్తిని అనిల్ గౌడ్ గ్రామంలో అంతర్గత రోడ్లు, రైతు వేదిక వంటి అనేక అభివృద్ధి చేపట్టి గ్రామానికి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారు. నా భర్త అడుగుజాడలో గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లడానికి మహిళా అభ్యర్థిగా బత్తిని కృష్ణవేణి అను నేను ముందుకొస్తున్నానన్నారు. ప్రజాబలం, ప్రజల ఆశీస్సులు తమకే ఉన్నాయని ప్రజా ఆశీస్సులతో సర్పంచిగా గెలుపొంది అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించి తమ సత్తా చూపిస్తామన్నారు.

## ఏకగ్రీవ మహిళా సర్పంచ్ కు సన్మానం

*నెల్లికుదురు,డిసెంబర్ 3, ప్రభాతవార్త*

మండలం పార్వతమ్మగూడెం గ్రామ సర్పంచ్ గా కీర్తిశేషులు ఏదేళ్ల



కొమ్మాల్ రెడ్డి సతీమణి ఏదేళ్ల పూలమ్మ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నైనాల మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య నైనాల మాజీ వార్డు సభ్యురాలు విజయ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసుకు ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నామినేషన్ల పరిశీలన..

*నర్మెట, డిసెంబరు 3 ప్రభాతవార్త :*

సర్పంచి ఎన్నికల నేపథ్యంలో రెండో విడతలో భాగంగా నర్మెట మండలంలో నామినేషన్ల పర్వం మంగళవారంతో ముగిసింది. 17 గ్రామ పంచాయతీల పరిధిలో 17 సర్పంచ్ స్థానాలు 148 వార్డు సభ్యులకు నామినేషన్ల పత్రాల స్వీకరణకు మండలంలో నాలుగు క్లస్టర్ ఏర్పాటు చేశారు. కాగా, 136మంది సర్పంచి స్థానాలకు, 316 వార్డు సభ్యుల స్థానాలకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరించారు. ఈసందర్భంగా బుధవారం నామినేషన్ల పరిశీలనలో ఎలాంటి తిరస్కరణలు జరగలేదని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, ఎంపీఓ వెంకట మల్లికార్జున్ తెలిపారు.



## మండలంలో సర్పంచ్ లకు 11, వార్డులకు 24 నామినేషన్లు...

### నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన జెసి శ్రీజ...

*సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల మూడో దశ నామినేషన్ల స్వీకరణ తొలి రోజు అయిన బుధవారం సత్తుపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలో గాను ఏడు పంచాయతీల నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా 11మంది నామినేషన్ లో దాఖలు చేయగా, వార్డు సభ్యులుగా 24 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రా లైన మండలంలోని కిష్టారం, ఏం సూర్ లోని లింగపాలెం కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ



బుధవారం పరిశీలన చేసి అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆమె వెంట ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, తాసిల్దార్ పు న్నం సత్యనారాయణ, ఎంపీఓ జోష్నాదేవి, జిపి కార్యదర్శి రమణ స్వామిలు ఉన్నారు. పంచాయతీల వారీగా నామినేషన్లు బుగ్గపాడు సర్పంచ్ అభ్యర్థిగా ఒక నామినేషన్, వార్డులకు 8 నామినేషన్లు, చెరుకుపల్లికి రెండు సర్పంచ్ నామినేషన్లు, వార్డులకు నాలుగు నామినేషన్లు, కాకర్ల పల్లి కి సర్పంచిగా రెండు నామినేషన్లు, వార్డులకు మూడు నామినేషన్లు, కిష్టారం సర్పంచ్ కి మూడు నామినేషన్లు, వార్డులకు రెండు నామినేషన్లు, కొత్తూరు వార్డుకుఒకటే, నారాయణపురంలోవార్డుకిరెండు, రేగళ్లపాడు లో వార్డుకిరెండు, రేజర్ల లో వార్డుకి ఒకటినామినేషన్లు కాగా, సదాశివుని పాలెం, తాళమడ, యాతాలకుంట లలో పంచాయతీ సర్పంచ్ గా ఒక్కొక్క నామినేషన్ చొప్పున దాఖలు చేశారు. యాతాల కుంట్లో ఒక వార్డుకు ఒక నామినేషన్ దాఖలు చేసినట్లు ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు.

## భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

గూడూరులోని ఎమ్మార్సీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి పలు కార్యక్రమాలు నిర్వహించారు.



ప్రతిభ ప్రదర్శించిన వారికి బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి పిల్లలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎమ్మీఓ రవికుమార్, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

*కాజీపేట్ డిసెంబర్3(ప్రభాతవార్త)*

జి.డబ్ల్యూ.ఎం.సి నగర మేయర్ కమీషనర్,సీఎంహెచ్వో,రాజారెడ్డి ఆదేశాల మేరకు 64 డివిజన్ టేకులగూడెం లో గల స్థానిక కార్పొరేటర్ ఆవాల.రాధిక రెడ్డి, ఆధ్వర్యంలో చేయి చేయి కలుపుదాం తడి చెత్తని పొడి చెత్తను వేరు చేద్దాం, కార్యక్రమంలో మాట్లాడుతూ తడి చెత్త (వంటగది వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు వంటివి) మరియు పొడి చెత్త (ప్లాస్టిక్, కాగితం, గాజు, లోహం వంటివి) వేరు చేయడం అనేది పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడటానికి చాలా ముఖ్యం. చెత్తను ఇంటి వద్దే వేరు చేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుంది, ఎందుకంటే తడి చెత్త నుండి ఎరువు లేదా బయోగ్యాస్ తయారు చేయవచ్చు,పొడి చెత్తను రీసైకిల్ చేయవచ్చు.చాలా మున్సిపాలిటీలు వ్యర్థాల నిర్వహణలో భాగంగా చెత్తను వేరు చేయాలని నివాసితులను కోరుతున్నాయి.దీని కోసం రెండు వేర్వేరు డబ్బాలు లేదా బ్యాగులను అందించవచ్చు.అన్నారు.తడి చెత్త,పొడి చెత్త హానికరం చెత్త వేరు వేరు చేసి ఇవ్వలని ప్రతి ఇంటికి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటో కి ఇవ్వాలని,వలంటీర్స్ ని కేటాయించి ప్రజలలో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. చేయి చేయి కలుపుదాం తడి చెత్తని పొడి చెత్తను వేరు చేద్దాం అనే నినాదంతో ముందుకు వెళుతూ స్వచ్ఛ వరంగల్ గా నిర్మిద్దా అన్నారు.

## ముగిసిన ఉపసంహరణల ప్రక్రియ

### ఒక సర్పంచ్, కొన్ని వార్డులు ఏకగ్రీవం

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

జిల్లాలో గ్రామపంచాయతి తుది విడత ఎన్నికలకు సంబంధించి బుధవారం అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. గూడూరు మండలంలోని 41 సర్పంచ్, 354 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనుండగా నామినేషన్ల పరిశీలన తర్వాత సర్పంచ్ అభ్యర్థులు 262, వార్డు స్థానాలకు 1014 మంది పోటీకి అర్హులుగా గుర్తించిన విషయం తెలసిందే. కాగా రాజకీయ పార్టీల పొత్తుల ఎత్తుగడల పర్వంలో భాగంగా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ శ్రేణుల మధ్య జరిగిన చర్చలు, ఒప్పందాల అనంతరం బుధవారం నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా అన్ని గ్రామపంచాయతీల నుండి చాలామంది సర్పంచ్ అభ్యర్థులు, వార్డు స్థానాల అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. పొత్తుల ఖరారుతో నామినేషన్ల ఉపసంహరణ తర్వాత చాలా వరకు సర్పంచ్, వార్డు స్థానాల్లో ముఖాముఖి పోటీ అనివార్యంగా మారింది. ఈ పరంపరలో మండలంలోని రాజనపల్లి సర్పంచ్ స్థానం ఏకగ్రీవవమైంది. అక్కడ సర్పంచ్ స్థానానికి తొలుత తొమ్మిది మంది అభ్యర్థులు పోటీలో నిలవగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా అందులో ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఈ క్రమంలో బరిలో ఏకైక అభ్యర్థిగా నిలిచిన జాటోతు మంగరవినాయక్ ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం అయింది. ఇదే పంచాయతిలోని 3,4,5,7 వార్డులకు కూడా ఉపసంహరణ తర్వాత ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే మిగలడంతో వారి ఎన్నిక కూడా ఏకగ్రీవంగా మారింది. మిగిలిన నాలుగు వార్డులకు పోలింగ్ జరగనుంది. అదేవిధంగా చిర్రకుంటతండా పంచాయతిలోని 8 వార్డులకు కూడా ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే మిగలగా సర్పంచ్ స్థానానికి మాత్రం పోటీ ఉన్నట్లు తెలిసింది. బొద్దుగొండ పంచాయతిలో నాలుగు వార్డులు ఏకగ్రీవమైనట్లు సమాచారం. అయితే వీటిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. సంబంధిత వివరాలను మండల అధికారులు జిల్లా అధికారులకు నివేదించి తదుపరి ప్రకటనలకై వేచి ఉన్నట్లు సమాచారం. నామినేషన్ల ఉపసంహరణల తర్వాత బరిలో ఉన్న అభ్యర్థులకు బుధవారం సాయంత్రం ఎన్నికల గుర్తులను కేటాయించారు. మండలంలోని 41 గ్రామపంచాయతీలకు 12 క్లస్టర్లు ఏర్పాటు చేసి గత నెల 27 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నుండి బుధవారం ఉపసంహరణ ప్రక్రియ వరకు పూర్తి చేసిన రిటర్నింగ్ అధికారులు ఆ తర్వాత తమ నివేదికలను, వాలిడ్ నామినేషన్ పత్రాలను మండల పరిషత్ కార్యాలయానికి అందించే ప్రక్రియ బుధవారం రాత్రి 9 గంటల వరకు కూడా పూర్తి కాలేదు. దీంతో నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను అధికారులు అధికారికంగా మీడియాకు అందించలేకపోయారు.

## మెగా చెస్ ఫైనల్పోటీలకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు ఆహ్వానం

*జనగామ టౌన్, డిసెంబరు 3 ప్రభాతవార్త :*

గుడాల భూమయ్య జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం నిర్వహించే చెస్ చాంపియన్షిప్ పోటీలలో భాగంగా 2025సంవత్సరానికి సంబంధించి నిర్వహించే మెగా చెస్ ఫైనల్ పోటీలకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్బాషా,



అదనపు కలెక్టర్ వి ంకేష్ కుంవార్ లను బుధవారం కలిసి ఆహ్వానించినట్లు ఫౌండేషన్ సభ్యులు, కాసాల సంతోష్కుమార్ తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించే పోటీ కార్యక్రమానికి జీసీడీఓ గౌసియాబేగం, ఏఎంఓ బి.శ్రీనివాస్లను కూడా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి



ఫౌండేషన్ చైర్మన్ గుడాల శ్రీనివాస్, కో చైర్మన్లు గుడాల వేణు, గుడాల శ్రీధర్ రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కాసాల సంతోష్కుమార్ను పలువురు అభినందించారు.




## బీఆర్ఎస్ పార్టీలో చేరిన దాసరి అశోక్...

*కేసముద్రం, డిసెంబర్ 3 ప్రభాతవార్త...*

కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో బిజెపి పార్టీ అభ్యర్థి దాసరి అశోక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాంకాల భాస్కర్ కి తమ మద్దతు ప్రకటించి తమ అభ్యర్థిత్వాన్ని విరమించుకొని గ్రామ పార్టీ ఆధ్వర్యంలో



బిఆర్ ఎస్ పార్టీలో చేరినారు. వారికి టిఆర్ఎస్ మండల పార్టీ తరఫునుంచి గ్రామ పార్టీ తరఫునుంచి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా దాసరి అశోక్ మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థినీ ఓటమిపాలు చేయడమే ఎజెండగా బీఆర్ఎస్ పార్టీలో చేరానని, నేను పోటీలో ఉండడం మూలంగా ప్రత్యర్థి అభ్యర్థి గెలిచే అవకాశం ఉందని, ఇద్దరు యువకులం ఒకటైయ్యామని అన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం తన వంతు ఆర్థిక సహాయంతో పాటు గ్రామంలోని వాడవాడల తిరుగుతూ గెలుపు కోసం కృషి చేస్తానని ఈసందర్భంగా అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బీ .రామ్మోహన్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి , మాజీ ఎంపిటిసి యాకమల్లు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పి కొమురమల్లు, మాజీ ఎంపిటిసి జి రాజు పాల్గొన్నారు .

## తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన శ్రీకాంత చారి.

*కేసముద్రం డిసెంబర్ 3 ప్రభాతవార్త....*

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాగంటి కిషన్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అవకాశాలను ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రజలకు దక్కకుండా చేస్తున్న నేపథ్యంలో ప్రత్యేక తెలంగాణ ద్వారా సమస్యలు పరిష్కరించబడతాయని ఉద్యమం లేచిన నేపథ్యంలో ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపడానికి తన ప్రాణాలను బలిదానం చేసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి అని కొనియాడారు. తన శరీరం మంటలతో దహనం అవుతున్న లెక్కచేయకుండా జై తెలంగాణ అంటూ నినదించిన వీరుడని అన్నారు. శ్రీకాంత్ చారి అమరత్వాన్ని తెలంగాణ ప్రజలు మర్చిపోరని అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వం పొందుపరిచిన హామీలలో భాగమైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,ఇళ్లను ఇస్తామని ఆమె ఇవ్వడం జరిగింది తక్షణమే ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి పెన్షన్ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దర్శు నాయక్,మంద భాస్కర్, శివారపు శ్రీధర్ సోమారపు వెంకటయ్య,కళ్యాం శ్రీనివాస్, వాంకుడోత్ సూర్య, నర్సిరెడ్డి, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీ సక్రమంగా జరగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోస్టల్ బ్యాలట్ పత్రాలను సర్వీస్ ఓటర్లకు, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు సరిగ్గా పంపిణి జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. పోస్టల్ బ్యాలట్ పంపిణి, నిర్వహణ మీద బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జడ్పీ సీఈఓ, డిపిఓ, అన్ని మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్‌లతో, ఎంపీవోలతో కలెక్టర్ రిజ్వాన్ బాషా గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ముందుగా పోస్టల్ బ్యాలట్ పంపిణి, నిర్వహణ తదితర అన్ని ప్రక్రియలకు సంబందించి మాస్టర్ ట్రైనర్ రామరాజు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో ఈనెల 9వ తేదీన ఎంపిడిఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్‌కోసం ఫెసిలిటేషన్ కేంద్రంకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూశాఖ అధికారి గెజిటెడ్



అధికారిగా ఫారం 17లో సంతకం చెయ్యడానికి అందుబాటులో ఉంటారన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారి దానికి సంబంధించిన వివరాలు నమోదు చేస్తారన్నారు. ఎవరికి అయితే పోస్టల్ బ్యాలట్ ఇస్తున్నామో వారి వివరాలు ఒక రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఓటరు సహాయక కేంద్రంలో ఓటింగ్ గోప్యతకు భంగం కలగకుండా ఓటింగ్ కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలని, సర్వీస్ ఓటర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా తయారు అయిన తర్వాత 24 గంటల్లోపు పోస్ట్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారి పంపాలన్నారు. ఈసందర్భంగా వివరాలను రికార్డు చేయాలని సూచించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ తిరిగి ఎంపీడీవో కార్యాలయం కు చేరినపుడు సంబంధిత ఎన్నికల అధికారి చేరిన సమయం, తేదీ రికార్డు చేయాలని, కౌంటింగ్‌కు సమయానికి ఒక గంటముందు చేరిన అన్ని పోస్టల్ బ్యాలెట్‌లను కౌంటింగ్‌కు అనుమతిస్తారన్నారు.

జిల్లాస్థాయిలో కలెక్టరెట్ ఏఓ మండలస్థాయిలో తహసీల్దార్‌లు నోడల్ ఆఫీసర్‌గా ఉంటారని, మొత్తం ప్రక్రియ వీడియో గ్రాఫి చేయలని, పోటీచేసే అభ్యర్థులు కూడా ఈ ప్రక్రియను పరిశీలించవచ్చున్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. పోలింగ్ జరిగే ప్రాంతాలలో ఫోటో ఓటర్‌స్లిప్‌లు పంపిణీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొదటివిడత పోలింగ్ జరిగే మండలాల్లో ఈనెల 6న పోలింగ్ అధికారులకు రెండోవిడత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రేపు మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో అభ్యర్థులతో ఎన్నికల వ్యయానికి సంబంధించిన అవగాహన కార్యక్రమ మును ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు, మండల స్థాయిఅధికారులు అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సత్య శారద**

**చెన్నారావుపేట,డిసెంబర్3,ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల విధులను సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలో బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.నామినేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతుంది,ఎలాంటి నిబంధనలు పాటిస్తున్నారో తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ నామినేషన్ల ప్రక్రియ నుండి ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.అనుమతి లేకుండా ఎవరు వెళ్లకూడదన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటిస్తూ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందన్నారు. డిబిసిడిఓ పుష్పలత, మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ. ఎంపీడీవో వెంకటసాయి,శివానంద్ తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పనులను వేగవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**



పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనులు, భవిత కేంద్రాలు నిర్వహణ, మరుగుదొడ్లు, చిల్డ్రెన్ విత్ స్పెషల్ నీడ్స్ (ద్రిశీవి) సదుపాయాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ, విద్యా, ప్రణాళిక టిజి ఈడబ్ల్యు ఐడిసి, పీఆర్ ఇంజినీరింగ్, ప్రణాళిక శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి పనుల్లో ఎటువంటి ఆలస్యం జరుగకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు.నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా మరుగుదొడ్లు మరియు భవిత కేంద్రాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.సివిల్ పనుల పురోగతిని రోజువారీగా మానిటర్ చేసి, పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలు వారి చదువు వాతావరణాన్ని మెరుగుపరిచేలా ఉండాలని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువుల్లో పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్ర, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, టిజిఈడబ్ల్యూ ఐడిసి ఈఈ అరుణ్ కుమార్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 3 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను ఆర్ట్స్ కళాశాల దివ్యాంగుల సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎం రహమాన్ పాల్గొని మాట్లాడుతూ "దివ్యాంగులు సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉన్నారు. వారు తమ సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అన్ని అవకాశాలను పొందాల్సిన అవసరం ఉందని మనందరం గుర్తించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ శేషు, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ వి నవీన్

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

దివ్యాంగులు ఎన్ని అడ్డంకులు ఉన్నా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ సివిల్, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ అఖిల, ఎస్పి సంకీర్త్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సహకారాలు అందిస్తోందని తెలిపారు. సదరం సర్టిఫికెట్లు జారీతో పాటు 'భవిత' కేంద్రాల ద్వారా విద్యా ్ౖనెపుణ్యాభివృద్ధికి.కృషి చేస్తున్నామని అన్నారు.ఇటీవల డాక్టర్ బి.ఆర్.



అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో దివ్యాంగులు అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రశంసిస్తూ, శాఖల ద్వారా అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. మీ అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి అని, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.తదుపరి న్యాయ సహకార సంస్థ ఛైర్మన్ అఖిల మాట్లాడుతూ..వైకల్యం ఉన్న అనేక మంది దివ్యాంగులు చిత్రకళ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలుస్తున్నారు. దివ్యాంగుల హక్కులకు సంబంధించి కోర్టుకు వచ్చే దివ్యాంగులకు న్యాయవాదిని ఏర్పాటు చేసి పూర్తి న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. నేను చేయలేను అనే భావనను వదిలి, పాజిటివ్ ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ..దివ్యాంగులు డిజేబుల్ కాదని డిపెండబుల్ అన్నారు. దివ్యాంగులకు ప్రతిబంధకాలు విజయానికి అడ్డంకులు కావని, టాలెంట్ విషయంలో దివ్యాంగులు ఇతరులకంటే ఏమాత్రం తీసిపోరని తెలిపారు. లోపాలను గుర్తుచేసుకుంటూ ఆగకుండ, అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలన్నారు. దివ్యాంగులలో అసాధ్యాన్ని సాధించే శక్తి ఉందని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్ర, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఆర్డిఓ బాలకృష్ణ, మెప్మా పిడి రాజేశ్వరి, హెచ్ఎమ్ఆర్టీ సంస్థ అధ్యక్షురాలు కే. రజిత, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు అయిలి మారుతి, పారా ఒలంపిక్స్ జిల్లా అధ్యక్షులు కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నెక్కొండ, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం అమిన్‌పేట గ్రామ పంచాయతీ క్లస్టర్‌లో జరుగుతున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ,అధికారులు తీసుకున్న ఏర్పాట్లు,ఎన్నికల నిర్వహణలో పారదర్శకత అంశాలను ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ ఉమారాణి,ఇతర ఎన్నికల అధికారులు కలెక్టర్‌కు నామినేషన్ స్వీకరణ వ్యవస్థ,భద్రతా చర్యలు,అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అందించారు.నామినేషన్ ప్రక్రియ



నిబంధనలు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సజావుగా సాగాలని కలెక్టర్ అధికారులు సూచించారు.అభ్యర్థులు,ప్రజలు ప్రశాంతంగా,క్రమశిక్షణతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు.వారి వెంట తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీఓ యాసం లావణ్య ఎంపీఓ దయాకర్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.